హైదరాబాద్ వార్త



# జూపార్కులో ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం



జూ పార్కులోని పెద్ద పులి

**చార్మినార్,జూలై 29 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో మంగళవారం ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం జరిగింది.అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా 500 మంది విద్యార్థులతో జూపార్కులో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జూ పార్కులో పలు రకాల యాభై మొక్కలు నాటారు.జూ పార్కు డిప్యూటీ క్యూ రేటర్ ఎం.బర్నోబా,వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎంఎ హకీం,అసిస్టెంట్ క్యూరేటర్ మూడు లక్ష్మణ్,డిప్యూటీ రేంజ్ అధికారులు మాధవిలత,దేవేందర్ దాసియా,ఎఫ్ఎస్ఓ వెంకటరావు,పిఆర్ఓ హెచ్.ఎం.హనీఫ్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రస్తుతం జూ పార్కులో 22 పులులు ఉన్నాయి.వాటిలో తెల్ల పులులు 14,బెంగాలీ టైగర్లు 8 కలవు.

# రాజాసింగ్..రా అంటే వెంటనే పార్టీలోకి వెళ్లిపోతా!

**-గోషామహల్‌కు ఉప ఎన్నిక రాదు..మూడేళ్లు నేనే ఎమ్మెల్యే**
**-పార్టీకి రాజీనామా చేశాను.. ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదు**
**-ఆ పార్టీలకి నేను మ్యాచ్ కాను**

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారిర ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనను బిజెపి ఎమ్మెల్యే అని చెప్పొచ్చని, గోషామహల్‌కు మూడేళ్లు తానే ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. కొన్ని తాను తప్పులు చేశానని, సోషల్ మీడియా మరికొన్ని తప్పుడు ప్రచారం చేసిందన్నారు. తమ పార్టీలో మిత్రులు, శత్రువులు ఉంటారని చెప్పారు. మీడియాకు రాజా సింగ్ లీక్‌లు ఇస్తున్నారని మా వాళ్లే కొందరు ఢిల్లీకి ఫిర్యాదు చేశారని తెలిపారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదన్నారు. బిజెపి పార్టీకి మాత్రమే రాజీనామా చేశాను అని, ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదని స్పష్టం చేశారు. బిజెపి తన ఇల్లు అని, రాజా సింగ్ రా అంటే వెంటనే పార్టీలోకి వెళ్లిపోతాను అని రాజాసింగ్ చెప్పారు.

"నన్ను బీజేపీ ఎమ్మెల్యే అని చెప్పొచ్చు. కొన్ని నా తప్పులు జరిగాయి, సోషల్ మీడియా మరికొన్ని తప్పు ప్రచారం చేసింది. అమిత్ షా, ప్రధాని మోడీ ఫోన్ చేశారని తప్పుడు ప్రచారం చేశారు. పార్టీలో మిత్రులు, శత్రువులు ఉంటారు. మీడియాకు రాజా సింగ్ లీక్ ఇస్తున్నారని మా వాళ్లే కొందరు ఢిల్లీకి పిర్యాదు చేశారు. పెన్ డ్రైవ్లో నా మీద ఫిర్యాదులు పంపించారు. పిర్యాదులు, సోషల్ మీడియా వార్తలతో నా రాజీనామాను పెద్దలు ఆమోదించారు. గోషామహల్లో ఉప ఎన్నిక రాదు. నేను పార్టీకి రాజీనామా



చేశాను, ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడ ఉప ఎన్నిక జరగకుండా ఇక్కడ ఎలా జరుగుతుంది. ఉప ఎన్నిక వస్తుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పాత బట్టలు ఐరన్ చేసుకొని తిరుగుతున్నారు. కొందరు మా పార్టీ వాళ్లు కూడా తిరుగుతున్నారు. మూడేళ్లు ఎమ్మెల్యేను నేనే. మా పెద్దవాళ్లు పిలిస్తే ఢిల్లీ వెళ్లి మాట్లాడుతాను. అన్ని విషయాలు పార్టీకి చెబుతాను. చాలా మంది పార్టీనీ ఎందుకు విడిచి వెళ్లరు, ఇతర పార్టీల నుండి వచ్చిన వారు అవమానాలు ఎందుకు భరిస్తున్నారు.. ఇవన్నీ చెబుతాను. ఇవాళ లేకపోతే రేపు అయినా పిలుస్తారు అని అనుకుంటున్నా"అని ఎమ్మెల్యే రాజా సింగ్ తెలిపారు.

"నేను బీజేపీ హై కమాండ్‌ను కలిసేందుకు ప్రయత్నం చేస్తున్నాను. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మా అధిష్ఠానం పిలుస్తుందనే నమ్మకం ఉంది. వేరే పార్టీలో ఉండలేను, ఆ పార్టీలకి నేను మ్యాచ్ కాను. బీజేపీ నా ఇల్లు, రాజాసింగ్ రా అంటే వెంటనే పార్టీలోకి వెళ్లిపోతాను. నా వెనుక ఎవరు లేరు. గతంలో 14 నెలలు బీజేపీ నుండి సస్పెండ్ అయ్యాను. నా శత్రువులు పార్టీలో ఉన్నారు, ఇతర పార్టీలో కూడా ఉన్నారు. నేను ఏ పార్టీలోకి వెళ్లినా ఆ పార్టీకి నష్టమే. టీడీపీ, శివసేన, జనసేన ఈ మూడు పార్టీలు మా అలియన్స్ పార్టీలే. ధర్మ ప్రచారం, నియోజకవర్గం ప్రజలే ఈ రెండే నా ముందున్న అంశాలు. నా లాంటి వాళ్ళు వస్తారు పోతారు, బీజేపీ ఉండాలి. తెలంగాణలో ఉన్న వారికి ఇవాళ కాకున్న రేపు అయినా బుద్ధి వస్తుంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది"అని ఎమ్మెల్యే రాజా సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

# జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో పక్కా లోకల్

**-క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్**



యూసుఫ్‌గూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్.

**యూసుఫ్‌గూడ, జూలై 29, ప్రభాతవార్త :**

జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో స్థానిక అభ్యర్థిని భరిలోకి దింపుతామని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బలమైన అభ్యర్థి కోసం క్షేత్రం స్థాయిలో సర్వే చేయించినట్లు తెలిపారు. మంగళవారం జూబ్లిహిల్స్ కాంగ్రెస్ నేతలు హజారుద్దీన్, నవీన్ యాదవ్ లతో కలిసి యూసుఫ్‌గూడలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అభ్యర్థులు ఎవరున్నా అందరు కలిసి పనిచేయాలని చెప్పారు. ఆశావాహులు అన్ని డివిజన్‌లలో తిరిగి పార్టీని బలోపేతం చేయాలన్నారు. బయటివారికి ఎట్టి పరిస్థితుల్లో టికెట్టు ఇవ్వబోమని జూబ్లిహిల్స్ అభ్యర్థి పక్కా లోకల్ వారికే కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల ఫలితాలు రిపీట్ కాబోతున్నాయన్నారు. ఎవరైతే స్థానికులతో మమేకమవుతూ అందుబాటులో ఉన్నవారికి తప్పనిసరిగా అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్టీ నేతల మధ్య సమన్వయం కోసం 6 కార్పోరేషన్ చైర్మన్, ముగ్గురు మంత్రులం కలిసి పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తున్నామని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఆర్టీసిలో ఉచిత సౌకర్యం కల్పించామని 200 ల యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇస్తున్నామని పునరుద్ఘాటించారు. రైతు భరోసా, ఋణ మాఫీ, సన్నవడ్లకు బోనస్ వంటి ఎన్నో పథకాలను అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ఉపాధి పొందేవారు సొంతూరు వెళ్ళి అక్కడ నివాసం ఉండే పరిస్థితి లేదని వారికి నివాస ప్రాంతాలలోనే ఇళ్ళు కట్టించే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడంతో పాటు స్థలం లేని వారికి ఎలా ఇవ్వాలనేది ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నగరంలో దాదాపు 50వేల రేషన్‌కార్డులు వెరిఫికేషన్ పూర్తి అయ్యాయని వాటిని పంపిణీ చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులను బట్టి రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. హైదరాబాద్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అనేక ఫ్లైయవర్‌లు, అండర్‌పాస్‌లు, ఎస్టీపీలు పార్కులు, డ్రైనేజిలు, నిర్మిస్తున్నామని తెలిపారు. నగరాన్ని కాలుష్య రహితంగా మారుస్తున్నామని రింగ్‌రోడ్డులోపల ఈవీ, సిఎన్‌జిఎల్‌పిజి ఆటోలను మాత్రమే అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఆర్టీసి బస్సులు కూడా ఎలక్రికల్‌గా మారుస్తున్నామన్నారు. ఈసందర్భంగా స్థానిక నియోజకవర్గం కార్పోరేటర్‌లు కార్యకర్తలు నాయకులు బూత్‌స్థాయి నాయకులతో కలిసి మంత్రి చాయ్ బిస్కెట్లు తింటూ చిట్‌చాట్ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రేటర్ మాజీ ఉపమేయర్, బోరబండ కార్పోరేటర్ బాబా ఫసియుద్దీన్, రహ్మత్‌నగర్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



ప్రకాశం నగర్ ఎల్లమ్మ నాగదేవత ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

**బేగంపేట జులై 29,ప్రభాతవార్త**

నాగుల పంచమి సందర్భంగా బేగంపేట ప్రకాశం నగర్ పాత రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఉన్న ఎల్లమ్మ నాగదేవత ఆలయానికి భక్తులు పోటెత్తారు.పుట్టలో పాలు పోసి నైవేద్యాలు సమర్పించారు.ఉదయం నుంచి ఆలయానికి పెద్ద సంఖ్యలో చేరుకున్న మహిళలు నాగదేవత ఆలయంలో పసుపు,కుంకుమలు సమర్పించడంతో పాటు పుట్టలో పాలు పోసి,కోడిగుడ్లు వేసి నైవేద్యం సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం వద్ద ఆలయ ఫౌండర్ ఛైర్మన్ జాండ్ల కృష్ణ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేసారు.పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు ఆలయం వద్ద పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో సరిత,పార్వతి,తుకారం,లక్ష్మీనారాయణ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**కిట కిట లాడిన దేవాలయాలు.....**

నాగుల పంచమి సందర్భంగా ఎస్పీరోడ్డు శ్రీవీరహనుమాన్ ఆలయంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో నాగేంద్రునికి పూజలు నిర్వహించేందుకు ఆలయానికి పోటెత్తారు.ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.ఉదయం నుంచి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.బేగంపేట శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో ఉన్న శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి కి భక్తులు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ ఓ వంగా అంబుజ,ఆలయ ఫౌండర్ ఛైర్మన్ చెక్కల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసారు.

## గణేష్ వేడుకలకు మార్గదర్శకాలు జారీచేసిన సిపిసిబి, టిజిపిసిబిలు

**హైదరాబాద్, జులై 29 ప్రభాతవార్త**



వచ్చే నెల 27వ తేదీ నుండి జరిగే గణేష్ చతుర్థి వేడుకల సందర్భంగా పర్యావరణ అనుకూల విగ్రహ నిమజ్జనం కోసం కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు(సిపిసిబి),తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు (టిజీపిసిబి)లు సమన్వయంతో మార్గదర్శకాలు జారీ చేశాయి.పర్యావరణ అనుకూలమైన గణేష్ చతుర్థి పండుగను నిర్ధారించడానికి సవరించిన మార్గదర్శకాలను జారీ చేసింది.ఈ ఆదేశాల అమలు చేసే సంస్థల సమన్వయంతో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డులు ఈ మార్గదర్శకాల అమలును పర్యవేక్షిస్తాయి. ఈ చొరవకు మద్దతుగా విద్యా ప్రచారాలు, అవగాహన డ్రైవ్‌లు నిర్వహించబడతాయి. నదులు, నీటి వనరులను రక్షించడం, నీటి నాణ్యతను మెరుగుపరచడం కోసం చేసే ఈ చర్యలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. విగ్రహ నిమజ్జనానికి సంబంధించి పెరుగుతున్న పర్యావరణ ఆందోళనల దృష్ట్యా,ఈ క్రింది కీలక ఆదేశాలను అనుకరించాలని పేర్కొంది.

-ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లేదా ఇతర బయోడెగ్రడబుల్ చెందని పదార్థాలకు బదులుగా సహజ బంకమట్టితో తయారు చేసిన పర్యావరణ అనుకూల విగ్రహాలను ఉపయోగించాలి.

-నీటి వనరుల రసాయన కాలుష్యాన్ని తగ్గించడానికి విగ్రహాలను చందనం (గంధం), పసుపు, గెరువా (ఎర్ర ఓచర్) వంటి బయోడిగ్రేడబుల్ ఆర్గానిక్ రంగులతో అలంకరించాలి.

-స్థానిక అధికారులు విగ్రహ నిమజ్జనం కోసం ప్రత్యేకంగా తాత్కాలిక కృత్రిమ చెరువులు లేదా ట్యాంకులను సృష్టించి నిర్వహించాలి. సహజ జల వనరులను రక్షి ంచడానికి ఈ నిర్మాణాలను నిమజ్జన కాలం అంతటా నిర్వహించాలి.

- పర్యావరణ ప్రమాదాలను నివారించడానికి నిమజ్జన చెరువులలో నిలిచిపోయిన అన్నిరకాల మురుగునీటిని పటిక లేదా సున్నం ఉపయోగించి ముందే శుద్ధి చేయాలి.

-నిమజ్జన ప్రక్రియలో ఉత్పన్నమయ్యే ఘన వ్యర్థాలను 2016 ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు ప్రకారం సేకరించి పారవేయాలి.

# విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన అందాలి

**-తరగతి గదులు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి -జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**

**హైదరాబాద్,జూలై 29,ప్రభాతవార్త:**

విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి సంబంధిత ఉపా ధ్యాయులను ఆదేశించారు. మంగళ వారం సికింద్రా బాద్ మారేడుపల్లిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన వి ద్యాబోధన అందాలని ముఖ్యంగా డిజిటల్ విద్యాబో ధనపై విద్యార్థులకు ఎక్కువ మక్కువ కలిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గత సంవ త్సరం పదో తరగతిలో పదిమందికి పైగా విద్యార్థు లు అత్యధిక మార్కుల సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈవిద్యా సంవత్సరంలో పదో తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలని సూచిం చారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థకు ఎక్కువ ప్రాధా న్యత ఇస్తుందని ఆదిశగా విద్య బోధన ఉండాలన్నారు. పాఠశాలలోని వివిధ సబ్జెక్టులలో వెనుకంజ లో ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫామ్స్ టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ సమయానికి అందించారా లేదా అని అలాగే విద్యార్థుల సంఖ్య తెలుసుకున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనం లో భాగంగా విద్యార్థులకు మెనూ ప్రకారం సరైన సమయానికి ఆహార పదార్థాలు అందించాలని ఆమె సూచించారు. అదే ప్రాంగణంలో ఉన్న ఇంటర్ కళాశాల, ప్రీ ప్రైమరీ పాఠశాలలో వసతులు, అందు తున్న విద్య బోధన పై సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం అందిం చే ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రోహిణి, హెచ్ఎం మోహన్ ఆచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్లాస్‌రూంలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి

## నిరంతరాయంగా "విద్యుత్ సరఫరా" లక్ష్యం

**-లైన్ల పర్యవేక్షణకు ఎఫ్ఎంఎస్ సిస్టం అమలు**
**-1912 ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం**
**-ఎల్‌సిలు తీసుకోవాలంటే సిఎండీ అనుమతి తప్పనిసరి**
**-నిర్లక్ష్యం, అవకతవకలు జరిగే ఎస్ఈలు, డిఈలదే బాధ్యత**
**-టిజిఎస్‌పిడిసిఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్ డా.ఎన్. నర్సింహులు**

**హైదరాబాద్,జూలై 29, ప్రభాతవార్త:**



ప్రతి వినియోగదారునికి ఎలాంటి అంతరాలు లేకుండా నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా తమ సంస్థ పని చేస్తున్నదని టిజిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.నర్సింహులు తెలిపారు. ఈమేరకు బుధవారం ప్రభాత వార్త ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. స్వతహాగా ఇంజనీర్ అయినటువంటి సిఎండీ ముషారఫ్ ఫరూఖీ ఎంతో ప్రతిష్టాత్మకంగా టెక్నాలజీ పై తనకున్న పరిజ్ఞానంతో విద్యుత్ లైన్ల పర్యవేక్షణకు ఫీడర్ ఔటేజ్ మేనేజ్మెంట్ సిస్టం (ఎఫ్ఎంఎస్) కు అమలు లోకి తెచ్చారన్నారు. దీని వల్ల 33 కేవీ, 11 కేవీ లైన్ల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుందన్నారు. దీంతో విద్యుత్ సమస్యల ఏర్పడిన లైన్లను త్వరగా గుర్తించి వెంటనే పునరద్దురణ చర్యలు చేపట్టేందుకు వీలువుతుందన్నారు. గత కొన్ని నెలల నుండి అమలవుతున్న ఈ సిస్టం సూచనలను ఆధారం గా33 కేవీ, 11 కేవీ నెట్వర్క్‌ను పటిష్టం చేయడం జరిగిందని ప్రస్తుతం ఈ ఫీడర్లలో ఎలాంటి సమస్యలు లేవన్నారు. వర్షాలు పడ్డప్పుడు, భారీ గాలుల ప్రభావంతో కొన్ని చోట్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అయినప్పటికీ ఎఫ్ఎంఎస్ టెక్నాలజీతో త్వరగా సమస్య పరిష్కరించగలుగుతున్నామన్నారు. అలాగే 1912 ద్వారా అత్యధికంగా ఫిర్యాదులు నమోదయిన ఫీడర్లు, డిటిఆర్ నెట్వర్క్‌ను అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రతినెలా రెండు రోజులపాటు తనిఖీలు చేపట్టి వంగిన పోల్స్, దెబ్బతిన్న పోల్స్, హెచ్‌జిఫ్యుజ్ సెట్, ఎల్‌టిఫ్యుజ్ సెట్, డిటిఆర్ వైరింగ్, లూస్ లైన్స్, స్పెసర్స్, అదనపు ఎల్‌టి ఫీడర్, డిటిఆర్ఎర్తింగ్ వంటివి పరిశీలిస్తారని ఈ తనిఖీల్లో సరఫరా నిలిపివేతకు కారణాలు తెలుస్తున్నాయన్నారు. ఎక్కడైనా ఓవర్ హెడ్ లైన్ దెబ్బతింటే వాటి స్థానంలో ఎబి కేబుల్స్ వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎల్‌సిలు కూడా ఎలా పడితే అలా తీసుకోడానికి వీలు లేదుని ఎమర్జెన్సీ ఎల్‌సిలు తీసు కుంటే సిఎండీ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఎక్కడైనా నిరక్ష ్యం, అవక తవకలు జరిగితే వాటికి ఎస్ఈ,డిఈలు బాధ్యత వహించాల్సి ఉంటుందని డైరెక్టర్ నర్సింహులు పేర్కొన్నారు.

# మూసీ గర్భంలో ఆక్రమణలు తొలగింపు

**-ఎంజిబిఎస్ ప్రాంతంలో 9.62 ఎకరాలు కాపాడిన హైడ్రా -20మీటర్లకుపైగా మట్టితో నింపిన కబ్జాదారులు**



ఎంజిబిఎస్ సమీపంలో కబ్జాకి గురైన ప్రాంతం

**హైదరాబాద్,జూలై 29,ప్రభాతవార్త:**

నగరం నడిబొడ్డున.. ఎంజీబీఎస్, హైకోర్టు ఒక వైపు.. మరో వైపు ఉస్మానియా ఆసుపత్రి.. ఇలా వేలాది మంది సంచరించే ప్రాంతంలో కబ్జాల పర్వం కొనసాగింది. మూసీ నది గర్భంలో 20 నుంచి 25 మీటర్ల మేర మట్టిని నింపి రోడ్డుకు సమాంతరంగా చేసి ఆక్రమణలకు ఒడికట్టారు. ఆ ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. ఉదయం 6 గంటలకు ప్రారంభించి మధ్యాహ్నం 1 గంటకు పూర్తి చేసింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి 9.62 ఎకరాల భూమిని కాపాడింది. వాహనాల పార్కింగ్, పండ్లను నిలవ ఉంచేందుకు ఫ్రీజర్ల ఏర్పాటుతో పాటు నర్సరీ పేరిట నిర్వహిస్తున్న అక్రమ వ్యాపారానికి హైడ్రా అడ్డుకట్ట వేసింది. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాతబస్తీ ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఉన్న ఆక్రమణలు తొలగించింది. మూసీ ఆక్రమణలపై ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా చర్యలు తీసుకుంది. షెడ్డులు వేసుకుని నివాసముంటున్న వారి విషయంలో ఇబ్బంది లేకుండా జాగ్రత్త పడింది.

**కోర్టు ధిక్కరణ కేసులున్నా కొనసాగిన కబ్జాలు..**

తికారం సింగ్ 3.10 ఎకరాల మేర కబ్జా చేశారు. 1.30 ఎకరాల మేర పూనమ్ చాంద్ యాదవ్ ఆక్రమించారు. 5.22 ఎకరాల మేర జయకృష్ణ కబ్జా చేశారు. వీరిపై కోర్టు దిక్కరణ కేసులు కూడా ఉన్నాయి. ఈ కబ్జాలపై హైకోర్టు గతంలోనే కన్నెర్రజేసింది. వెంటనే ఆక్రమణలను తొలగించాలని కూడా రెవెన్యూ అధికారులను ఆదేశించింది. కోర్టు ఉత్తర్వుల మేరకు నాటి హైదరాబాద్ కలెక్టర్ వారిపై కేసులు కూడా పెట్టారు. ఇలా కోర్టు ధిక్కరణతో పాటు పోలీసు కేసులకు వెరవకుండా కబ్జాల పర్వం కొనసాగించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రధానంగా వాడారు. పండ్లను నిలువ చేసేందుకు ఫ్రీజర్లు కూడా ఏర్పాటు చేశారు. నర్సరీని కొంతమేర పెంచి వ్యాపార దందా కొనసాగిస్తున్నారు. అక్కడ కార్యాలయాల నిమిత్తం చిన్న షెడ్డులు కూడా నిర్మించారు. ఒక్కో వాహనానికి రోజుకు రూ. 300ల వరకూ వసూలు చేసి బస్సులు, లారీల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారు. నదీ గర్భంలోకి ఆక్రమణలకు పాల్పడి వ్యాపారాలు చేయడమే కాకుండా.. అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్టు పరిసర ప్రాంతాల ప్రజలు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

**20 మీటర్ల మేర మట్టితో నింపి....**

ఒకటి రెండు రోజుల్లో జరిగిన ఆక్రమణలు కావివి. మూసీ నదికి నిజాం కాలంలో రాతితో కట్టిన రిటైనింగ్ వాల్ స్పష్టంగా ఉంది. నదిలోంచి పైన రోడ్డుకు సమాంతరం చేసేందుకు వేలాది లారీలతో మట్టిని, నిర్మాణ వ్యర్థాలను పోశారు. ఇలా దశాబ్దాలుగా మూసీ నదిలో మట్టిని పోసి 20 మీటర్లకు పైగా నింపారు. అఫ్జల్‌గంజ్ రహదారికి సమాంతరంగా నదిని మార్చేశారు. వందల వేలాది బస్సులు, లారీల పార్కింగ్‌కోసం వినియోగిస్తుంటే వాటిని ఖాళీ చేయించింది హైడ్రా. షెడ్డులు వేసుకుని వ్యాపారం చేస్తుంటే వాటిని తొలగించి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ఈసందర్భంగా కబ్జాలను తొలగించిన హైడ్రాకు స్థానికులు అభినందనలు తెలిపారు. ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**మూసీ సుందరీకరణతో సంబంధం లేదు....**

మూసీ సుందరీకరణ పనులతో హైడ్రాకు సంబంధం లేదు. నదిలో ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించడం వరకే హైడ్రా పరిమితమైంది. మూసీని మట్టితో నింపి వ్యాపారానికి అడ్డాగా మార్చుకోవడంపైనే హైడ్రా చర్యలు తీసుకుంది. మూసీ సుందరీకరణ.. అభివృద్ధిలో హైడ్రా భాగస్వామ్యం అవ్వడంలేదని స్పష్టం చేసింది. ఓఆర్ఆర్ పరిధిలో నాలాలు, చెరువులు, పార్కులు, రహదారుల కబ్జాలను తొలగించిన మాదిరే మూసీ నదిలో ఆక్రమణలను తొలగించిందని హైడ్రా ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

# చిక్కడపల్లి వెంకటేశ్వర స్వామి వారి వార్షిక పవిత్రోత్సవాలు

**చిక్కడపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక పవిత్రోత్స వాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి. శ్రీనాథ్ గౌడ్, సహాయ కమిషనర్ అన్నపూర్ణ వివరించారు. ఆగస్టు ఏడవ తేదీ నుండి తొమ్మిదవ తేదీ వరకు మూడు రోజులపాటు ఉత్స వాలు జరుగుతాయని తెలిపారు. ఏడవ తేదీన పవిత్ర ఆహ్వానం, స్వస్తివచనం, రక్ష బంధనం, ఋత్విక్కరణము, అగ్ని ప్రతిష్ఠ, హవనం, వేద ప్రబంధ పారాయణము, ఆరగింపు, మంత్రపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. ఎనిమిది న స్వస్తివాచనం, మూర్తి హవనం, నవ కలశస్నపనం, అభిషేకం, వేద ప్రబంధ పారాయణము, ఆరగింపు, మంత్రపుష్పం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణఈ ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు ధాన్యాధివాసం, శయ్యాధి వాసము, పుష్పాది వాసము, మూర్తి కుంభవాహన, పవిత్రమూర్తి హోమం ఉంటుందని, సాయంత్రం ఐదు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు హోమం, వేదప్రబంధ పారాయణాలు నిర్వహిస్తామని, 9న పూర్ణాముతి, 41 కలశాలతో అభిషేకం, తిరుమంజనము, మహానైవేద్యం, మంత్రపుష్పం, పవిత్ర ప్రదానం అనంతరం చందనగోష్ఠి, వేదపండితులకు సన్మాన కార్యక్రమం జరుగుతుందన్నారు.

## ఆధ్యాత్మిక గ్రంథాలు సనాతన ధర్మానికి ప్రతీకలు

**-ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి**



శ్రీకాశీవిశ్వేశ్వర నామావళి' ఆధ్యాత్మిక గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ అనంతలక్ష్మి తదితరులు

**చిక్కడపల్లి, జూలై 29 ప్రభాతవార్త:**
ఆధ్యాత్మిక గ్రంథాలు సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలుస్తాయని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, వక్త డాక్టర్ అనంతలక్ష్మి అన్నారు. ప్రముఖ రచయిత్రి 'సంఘమిత్ర' కెహెచ్ఎస్. జగదాంబ రచించిన 'శ్రీకాశీవిశ్వేశ్వర నామావళి' సహస్రాధికం(పద్యరూపము) పుస్తకావిష్కరణ కార్యక్రమం మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. పింగళి వెంకయ్య చారిటబుల్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ విశిష్ట మహిళా పురస్కారగ్రహీత, పాఠ్యపుస్తక రచయిత్రి డాక్టర్ బండారు సుజాత రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ అనంతలక్ష్మి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. దర్శనమాత్రంచేత, స్మరణ మాత్రం చేత మనల్ని కరుణించే దైవం కాశీవిశ్వేశ్వరుడని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ పేకేటి గీతాశివరామ్, ఇండియన్ లైఫ్ అండ్ రైటర్ ప్రధాన సంపాదకులు సూరి సీతారామ్, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి రఘుశ్రీ, అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్రరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ లలితవాణి, కన్వీనర్ కె.శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు. కాశీలోని పద్దెనిమిది జ్యోతిర్లింగాలను ప్రతిఒక్కరు దర్శించాలని అన్నారు.

## విద్యార్థుల కోసం ఆదివారం జవహర్ బాలభవన్ - డైరెక్టర్ ఎస్.విజయలక్ష్మి

**నాంపల్లి, జూలై 29 ప్రభాతవార్త :**
హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాల విద్యార్థుల సౌకర్యార్థం ఇకనుండి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని జవహర్ బాలభవన్ ప్రతీ ఆదివారాల్లో తెరిచి ఉంటుందని డైరెక్టర్, ప్రత్యేక అధికారి ఎస్.విజయలక్ష్మి తెలిపారు. విద్యార్థులు విద్యా, వినోద కార్యకలాపాల్లో పాల్గొనడానికి మరిన్ని అవకాశాలను అందించడానికి, మెరుగు పరచడానికి ఈ మార్పు అమలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ మార్పులో భాగంగా ఇక నుండి ప్రతీ శుక్రవారం సెలవు దినంగా పరిగణించబడుతుందని తెలిపారు. జవహర్ బాలభవన్‌లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న కార్యకలాపాలు : సృజనాత్మక కళ; గాత్ర సంగీతం; శాస్త్రీయ నృత్యం-భరతనాట్యం; చేతిపనులు; పిల్లల లైబ్రరీ; వినూత్న సైన్స్-నమూనా ప్రయోగాలు, సైన్స్ క్లబ్‌లు, ప్రదర్శనలు; సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం; ఫాబ్రిక్ ఆర్ట్-పెయింటింగ్; కథచెప్పడం, ఇంటరాక్టివ్ గేమ్స్ మరియు పిల్లల గ్రంథాలయం. ఈ మార్పులను విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని డైరెక్టర్ ఎస్.విజలక్ష్మి కోరారు.

## డిసెంబర్ 13న పూర్వవిద్యార్థుల సమ్మేళనం




సమావేశంలో మాట్లాడుతున్న చక్రధర్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్,జూలై 29,ప్రభాతవార్త:**
ఈఏడాది డిసెంబర్ 13న సెయింట్ తెరాస స్కూల్ పూర్వవిద్యార్థుల అలుమనీ వేడుకలు ఘనంగా నిర్వహించనునట్లు పూర్వవిద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు వై.చక్రధర్‌యాదవ్ తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1968-2025 వరకు స్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులందరితో ఈకార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి హాజరయ్యే పూర్వవిద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా తమకు సమాచారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో కారనయదర్శి కె.ధనశేఖర్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సదాశివయాదవ్, కె,చక్రపాణి, భాస్కర్‌రాజు, రాధిక, విజయలక్ష్మి, జాయింట్ సెక్రటరీలు శ్రీనివాస్ రెడ్డి, రఫత్ సుల్తానా స్వప్న, శ్రీనివాస్, త్రిమూర్తులు పాల్గొన్నారు.

## నరసింహశాస్త్రి లేనిలోటు రంగస్థలానికి పూడ్చలేనిది



జీఎస్ఎన్.శాస్త్రికి ఘననివాళులర్పిస్తున్న ముక్తేశ్వరరావు, ఓలేటి, రఘురామ్, లంక, బుజ్జి, భాగిశాస్త్రి, శ్యాంప్రసాద్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, జూలై 29 ప్రభాతవార్త :** కళాతపస్వి, నటశేఖర, ప్రతిష్టాత్మక ఎన్.టి.ఆర్ రంగస్థల పురస్కార గ్రహీత గరికపాటి సుబ్బ నరసింహశాస్త్రి (జి.ఎస్.ఎన్.శాస్త్రి) భౌతికంగా దూరమవ్వడం రంగస్థలానికి పూడ్చలేనిలోటు, రంగస్థలం ఒక పెద్దదిక్కును కోల్పోయిందని వక్తలు తీవ్ర ఆవేదనతో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించి ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, యువకళావాహిని, కళావిపంచి, శ్రీకళానికేతన్, జంటనగరాల సాంస్కృతిక, సాహిత్య సంస్థల సంయుక్త నిర్వహణలో జరిగిన జిఎస్ఎన్.శాస్త్రి సంతాపసభలో విశ్రాంత ఐఎస్ అధికారి ముక్తేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాటకరంగానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం డా. ఓలేటి పార్వతీయం, వంశీరామరాజు, మద్దాళి రఘురామ్, బొప్పన నరసింహారావు (బుజ్జి), లంక లక్ష్మీనారాయణ, భాగి శివశంకరశాస్త్రి, సాధు శ్యాంప్రసాద్, జి.సత్యనారాయణ తదితర సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు మాట్లాడారు.



సంజయ్‌నగర్ ఎల్లమ్మ దేవాలయంలో నాగుల పంచమి వేడుకలు నిర్వహించిన దృశ్యం



పూజలు నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు



అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న మేకల సారంగపాణి

# ఘనంగా నాగుల పంచమి ప్రత్యేక పూజలు

**సంజయ్‌నగర్ ఎల్లమ్మ దేవాలయంలో**
**చిక్కడపల్లి, జూలై 29 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి సంజయ్‌నగర్ ఎల్లమ్మ దేవాలయంలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం కమిటీ చైర్మన్ రూపుల జయదేవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.మహిళలు ఆలయానికి చేరుకుని ప్రత్యేకపూజలు నిర్వహించి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. కార్యక్రమంలో కవిత, బి.వెంకట్ స్వామి గౌడ్, కె. మోహన్, ఆర్. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

**పీపుల్స్ పార్క్ నాగదేవత దేవాలయంలో**
భక్తిశ్రద్ధలతో ప్రజలు మంగళవాచం నాగులపంచమి వేడుకలు నిర్వహించారు. ఈ పండుగను పురస్కరించుకొని గాంధీనగర్ డివిజన్ లోని పీపుల్స్ పార్క్ నాగదేవత దేవాలయంలో ముచ్చకుర్తి ప్రభాకర్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, బిఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలఉ వంశి, రాజేశం, ఆలయ పూజారి శ్రీనివాస్ పెద్దసంఖ్యలో మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు.

**చిలకలగూడలో..**
**సికింద్రాబాద్, జూలై 29 ప్రభాతవార్త:** నాగుల పంచమి సందర్భంగా చిలకలగూడలోని నాగ దేవత ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ కమిటీ నాయకులు పొట్టి కుమార్, ఆనంద్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, దేవుడు కుమార్, ఈ ఎల్ ప్రతాప్ కుమార్, కుమార్ మాదిగ, నరసింహ, సింగారపు నరేష్, ఫాదర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇఓ విజయ్ కుమార్ కృషి ఎనలేనిది : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



గండిపేట ఎంఇఓ విజయ్ కుమార్ పదవీ విరమణ సభలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

**నార్సింగి, జూలై 29 ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంలో గండిపేట ఎంఇఓ విజయ్ కుమార్ ఎనలేని కృషి చేశారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగిలోని కెవిఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో గండిపేట ఎంఇఓ విజయ్ కుమార్ పదవీ విరమణ వేడుక కన్నుల పండువగా జరిగింది. అన్ని పార్టీల రాజకీయ నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు విజయ్ కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ తీసుకున్న బాధ్యతకు వన్నె తెచ్చేలా పని చేసిన అధికారులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. విజయ్ కుమార్ ఎంఇఓగా బాధ్యతలు తీసుకున్న తరువాత నిరంతరం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమన్వయం చేసి పదో తరగతి విద్యార్థులకు అదనపు తరగతులను చెప్పించి, ఉత్తీర్ణతా శాతంను గణనీయంగా పెంచారన్నారు. నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కష్టపడ్డారని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయులంతా విజయ్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శేష జీవితమంతా ఆనందంగా గడపాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు రామేశ్వరం నర్సిహ్మా, ప్రవీణ్ యాదవ్, శ్రావణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచమానవ అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవంపై జిఆర్‌పి అవగాహన




నాంపల్లి రైల్వేస్టేషన్‌లో అవగాహన కల్పిస్తున్న ప్రవీణ్‌కుమార్, కల్పన, రంగారావు, బిక్షపతి, నరేష్, ఆశిత తదితర హెడ్‌కానిస్టేబుళ్లు

**నాంపల్లి, జూలై 29 ప్రభాతవార్త :**
ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్స వాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ (నాంపల్లి) రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన అవగాహన, ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ రైల్వేపోలీస్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో మానవ అక్రమ రవాణా, ప్రత్యేకంగా చిన్నపిల్లల అక్రమ రవాణా రోజురోజుకూ పెరిగిపోతుందని, దాని మనందరం కలిసికట్టుగా కట్టడిచేసే పూర్తి బాధ్యత స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. వివిధ రాష్ట్రాల నుండి పిల్లలను పనిపేరుతో, ప్రేమ పేరుతో, వివిధ అవకాశాల పేరుతో ముఖ్యంగా వారి పేదరికాన్ని అవకాశంగా సొమ్ము చేసుకునేందుకు మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నారని, అలాంటివారు ఎంతవారైనా ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తేలేదని తీవ్రంగా హెచ్చరించారు. బచపన్ బచావో ఆందోళన్ సభ్యులు నరేష్, ఆశిత, పర్వతాలు, మాధవి తదితరులు మాట్లాడుతూ ప్రతీ 7 నిముషాలకొకసారి ఒక అమ్మాయి అక్రమ రవాణా బాధితులుగా మారుతున్నట్లు, ప్రతీ నిముషానికొకసారి ఒక పిల్లాడు బాల కార్మికునిగా మారుతున్నట్లు పేర్కొన్నారు. ఈవిధంగా 18ఏళ్లలోపు మైనర్ పిల్లల నుండి శ్రమరూపంలో దోపిడీ, హింసకు గురిచేస్తున్నట్లు వివరించారు. సమాజంలో ప్రతీఒక్కరం ఇకనైనా మేల్కొని ఈ దుశ్చర్యలను అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ రైల్వేపోలీస్ ఫోర్స్ అధికారులు కల్పన, ఎస్ఐ రంగారావు, ఎఎస్ఐ బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్స్, జిఆర్‌పి హెడ్‌కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## బోరబండ నాట్కో ప్రభుత్వ పాఠశాలకు జాతీయ స్థాయి గుర్తింపు రావడం అభినందనీయం

**-ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

**యూసుఫ్‌గూడ, జూలై 29, ప్రభాతవార్త :**
విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా విద్యార్థులకు విదాభోధన చేసే భాద్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. మంగళవారం బోరబండ ఎన్ఆర్ఆర్ పురం సైట్ 3 పెద్దమ్మ నగర్ నాట్కో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ జాతీయ గుర్తింపు వచ్చిన సందర్భంగా ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్‌తో కలిసి పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్ని హంగులతో తీర్చి దిద్దడం అత్యధిక మంది విద్యార్థులతో పాఠశాలను ముందుకు తీసుకువెళ్ళడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ కూడా నిర్వహించడంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అన్ని పాఠశాలలను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు అనంతరం కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ మాట్లాడుతూ బోరబండ ప్రాంతంలో అత్యధికంగా పేద నిరుపేద కుటుంబాలే నివసిస్తున్నాయని వారి పిల్లలకు ఉన్నతమైన విద్యను అభ్యసించేందుకు తమ వంతుగా బోరబండ నాట్కో పాఠశాల ప్రాంగణంలోనే జూనియర్ కళాశాల కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కె గీత మాట్లాడుతూ నాట్కో ప్రభుత్వ పాఠశాల బిఎమ్‌శ్రీ ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా స్కీమ్ కింద 40శాతం రాష్ట్ర నిధులు 60శాతం కేంద్ర నిధులతో సమిష్టిగా స్కూల్‌లను అభివృద్ధి పరచడం జరుగుతుందని అన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో ఉన్న పలు సమస్యలపై పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే అద్దంకి దయాకర్‌కు పాఠశాల ఉపాధ్యాయులు వినతీ పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటి ఎజ్యుకేషనల్ ఆఫీసర్ ఇమ్మానియేల్ రాజ్, ఆగమనితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కస్తున్నాం

**- విద్యుత్ శాఖ సైబర్‌సిటీ సీనియర్ అధికారి చంద్రశేఖర్**
**- హర్షం వ్యక్తం చేసిన ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ**



మణికొండ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో విద్యుత్ సమస్య పరిష్కారంపై సమావేశమైన అధికారులు, కాలనీ వాసుల దృశ్యం

**నార్సింగి, జూలై 29 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీలో విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ సైబర్‌సిటీ సీనియర్ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో విద్యుత్ శాఖ ఇబ్రహీంబాగ్ డిఇ రమేష్ చంద్ర, ఏడీఈ అంబేద్కర్, ఏఈ సంతోష్ కుమార్, ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీలతో కలిసి చంద్రశేఖర్ పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణికొండ మొత్తం వచ్చే ఏడాదిన్నర కాలంలో భూగర్భ విద్యుత్ కేబులింగ్ వేసే ప్రణాళిక చేయబడిందని, త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఫీడర్‌లో ఏర్పడే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరిస్తున్నామని, విద్యుత్ సరఫరాలో లోపాలను స్వయం చాలకంగా గుర్తించేందుకు రూ. 18.కోట్ల పెటుబ్బడితో 60.ఆటో రీక్లోజర్‌లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాను వినియోగదారులకు అందించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తున్నామని, వినియోగదారులంతా సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ మరింత వేగంగా సేవలు అందించేందుకు తోడ్పాటును అందించాలని చంద్రశేఖర్ సూచించారు. కాలనీ ప్రతినిధులు విద్యుత్ అధికారులు స్పందన పట్ల సంతోషంను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఎస్‌విఎన్ఎస్ శర్మ, ప్రదీప్ కుమార్‌రెడ్డి, మహేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కరిస్తున్నాం : ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను కలిసిన కాలనీ సభ్యులు

**కంటోన్మెంట్, జూలై 29 ప్రభాతవార్త:**
బోయిన్ పల్లి పరిధిలోని మర్రి రామ్ రెడ్డి కాలనీ, ఓల్డ్ సీతారాంపురం, పద్మశాలి కాలనీ, రామన్నకుంట చెరువు ప్రాంతంలోని తదితర 15 కాలనీలు ఎన్నో సంవత్సరాలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నాల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈరోజు ఆయా కాలనీల వాసులు సమావేశం ఏర్పాటు చేసుకొని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను ఆహ్వానించడంతో ఎమ్మెల్యే సమావేశానికి హాజరై వారి సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు కంటోన్మెంట్ బోర్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాలనీల అధ్యక్షులు సంపత్ కుమార్ రెడ్డి ,చెన్నకేశవులు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పులుల దినోత్సవం



**పేట్ బషీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త**
అంతర్జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ, దూలపల్లి నందు ప్రపంచ పులల దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎఫ్ఎస్ డా. అనూప్ కుమార్ నాయక్ హాజరయ్యారు. ఈ వేడుకలకు సంబంధించి జూలై 25న నగరంలోని నాలుగు ప్రభుత్వ, 23 ప్రైవేట్ పాఠశాలల నుండి దాదాపు 350 మంది విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కవ్వాల్ వైల్డ్ లైఫ్ తరపున అక్కడ లభించే పక్షులు, సీతాకోక చిలుకల వైవిధ్యంపై ప్రచురించిన పుస్తకాలను విడుదల చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ ఆఫీసర్లు డా. పి సువర్ణ, ఏలు సింగ్ మేరు, రత్నాకర్ జౌహరి, ఎం సునీత భగవ త్, సంతారం, డా. సునీల్ హిరేమత్, డా. ఎస్ జె ఆషా, రమేష్, బి ప్రవీణ, వినయ్ కుమార్ సాహు, ఏ శంకర్, పలు స్వచ్ఛంద సంస్థల అధికారులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రముఖ నేత వి.జి పురుషోత్తం ఆక్మసిక మృతి

**బేగంబజార్,జూలై 29ప్రభాతవార్త:** సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ అరుధంతీ హరిజన సేవక్ మండలి సంఘం అధ్యక్షులు వి.జి పురుషోత్తం ఆకస్మిక మరణం పట్ల వివిధ పార్టీలకు చెందిన నాయకులు,అరుధంతీ హరిజన సేవక్ మండలి కార్యవర్గసభ్యులు తమ ప్రగాడ సంతాపాన్ని తెలిపారు.వి.జి పురుషోత్తం మరణ వార్తను తెలుసుకుని జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ లీడర్ గొంటిశంకర్‌యాదవ్,బిఆర్ఎస్ నాయకులు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్,గడ్డం శ్రీనివాస్‌యాదవ్,అరుధంతీ హరిజన సేవక్ మండలిమిద్దెకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎం.ధర్మేందర్‌లతో పాటు కార్యవర్గసభ్యులు బేగంబజార్‌లోని వి.జి.పురుషోత్తం నివాసానికి చేరుకుని పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళ్లు ఆర్పించారు.వి.జి మరణం తీరని లోటని అన్నారు.వారు తమ సంతాపాన్ని తెలిపారు.

## జనావాసాల మధ్య ఎస్‌టిపిలు పెట్టవద్దని ఎమ్మెల్యేకు వినతి



జనావాసాల మధ్య ఎస్‌టిపి ప్లాంట్లు పెట్టవద్దని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీల ప్రజలు

**నార్సింగి, జూలై 29 ప్రభాతవార్త :**
బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ జనావాసాల మధ్య ఎస్‌టిపి ప్లాంటును పెట్టవద్దని మంగళవారం కాలనీల ప్రజలు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా బండ్లగూడ కార్పోరేషన్ మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, కాలనీల ప్రతినిధులు ప్రభాకర్, హరీష్‌గౌడ్‌లు మాట్లాడుతూ విజ్ఞేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ, కేకే-2, దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి కాలనీలలో 2.వేల మంది ప్రజలు నివసిస్తున్నారని, ఈ ప్రాంతంలో ఎస్‌టిపి నిర్మాణం చేయవద్దని, ఆ నిర్ణయంను వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరామన్నారు. ఈ ప్లాంటు పెడితే వాతావరణ కాలుష్యం, శబ్దకాలుష్యం, దుర్వాసనతో స్థానిక ప్రజలంతా అనారోగ్యాలపాలవుతారని తెలిపామని వివరించారు. పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వాధ్యలబారిన పడుతారని, ప్రజల ఆరోగ్యంతో చెలమాట మాడే ఈ ప్లాంట్ నిర్మాణంను వెంటనే నిలుపుదల చేయాలని వినతిపత్రంలో ఎమ్మెల్యేను కోరడం జరిగిందని తెలిపారు. వినతిపత్రం చదివిన వెంటనే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పందిస్తూ సంబంధిత శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారిన కాలనీ వాసులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే స్పందన పట్ల కాలనీల ప్రజలంతా సంతోషంను వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే శ్రీగణేష్‌లు

**కంటోన్మెంట్, జూలై 29 ప్రభాతవార్త:**
బోయిన్‌పల్లిలోని ఎన్ఐఈపీఐడీ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చ్యుల్ డిసేబిలిటీస్)లో ఇస్మాయిలీ కమ్యూనిటీ ఆధ్వర్యంలోని అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు వారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు వారు నిపిడ్ వారితో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈ స్వచ్ఛంద సంస్థ వారు చేపట్టడం అభినందనీయమని, దివ్యాంగులు విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న ఈ సంస్థలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని, తాను కూడా సొంతంగా, ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించి దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



సికింద్రాబాద్ ఆర్.ఆర్ గ్రౌండ్‌లో జరిగిన ఎల్ఐసి దక్షిణ మధ్య మండలి అథ్లెటిక్ వాలీబాల్ ఎంపిక ట్రయల్స్ -2025-2026 విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన దృశ్యం

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలుశిక్ష



నిందితులను చర్లపల్లి జైలుకు తరలిస్తున్న పోలీసులు

**పేట్ బషీరాబాద్, జూలై 29, ప్రభాతవార్త**
మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురుకి జైలు శిక్ష విధించినట్లు అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ. నాగరాజు తెలిపారు. అత్వెల్లి అల్వాల్ టాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన వికాస్‌కు నాలుగు రోజులు జైలు శిక్ష విధించారు. అలాగే సోమ్లా నాయక్, అమర్నాథ్, మల్లేష్, షేక్ వలీలకు రెండు రోజులు జైలు శిక్ష, జరిమానా విధించారు. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం ఈ ఐదుగురిని చర్లపల్లి జైలుకు తరలించినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు తప్పదని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుందన్నారు. దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

## వేధింపులు భరించలేక భర్తపై హత్యాయత్నం -భార్యతో పాటు స్నేహితుల అరెస్ట్

**దుండిగల్, జూలై 29 ప్రభాతవార్త:** వేధింపులు భరించలేకపోతున్నానని ఓ బార్య తన స్నేహితులతో కలిసి తన భర్తపై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వనపర్తి జిల్లా, పెద్దగూడెంతాండాకు చెందిన రాందాస్‌నాయక్, జ్యోతి దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వచ్చి ప్రగతినగర్ రాజీవ్‌గృహకల్పలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు సంతానం. కొంతకాలంగా దంపతుల ఇరువురి మధ్య గొడవలు జరుగుతుండడంతో ఇరువురు విడిగా ఉంటున్నారు. కాగా నెల రోజుల కిందట ఇరువురి కుటుంబసభ్యులు వారికి సర్ది చెప్పి జ్యోతి ఉంటున్న నివాసంలో కలిసి ఉండాలని సూచించారు. నాటి నుండి కలిసి ఉంటుండగా గత వారం రోజుల నుండి భర్త వేధింపులకు గురిచేయడంతో కోపం పెంచుకున్న జ్యోతి తన భర్తను ఎలాగైనా తొలగించుకోవాలని భావించి తన స్నేహితుడు గోపి, బంధువు హేమంత్‌కు విషయాన్ని వివరించింది. ఇందులో భాగంగా ఈనెల 26న రాత్రి సమయంలో గోపి,హేమంత్‌లు మద్యం సేవిద్దాం అంటూ రాందాస్‌నాయక్‌ను భౌరంపేటలోని లహరి గ్రీన్‌పార్క్‌లోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్ళి బీరుసీసాలు, రాళ్ళతో అతనిపై విచక్షణరహితంగా దాడి చేసి పరారైయ్యారు. స్పహలోకి వచ్చిన రాందాస్‌నాయక్ భౌరంపేట ఇందిరమ్మకాలనీలో నివాసం ఉంటున్న సోదరుడి సహాయంతో బాచుపల్లిలోని వైద్యశాలకు వెళ్ళి చికిత్స చేయించుకున్నాడు. అనంతరం బాచుపల్లి పోలీసులు ఆశ్రయించగా కేసు నమోదు చేసుకొని జిరో ఎఫ్ఐఆర్‌ను దుండిగల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. దుండిగల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించడంతో నిందితులు జ్యోతి, గోపి, హేమంత్, శ్రీకాంత్, కరీముద్దీన్, సుబోద్‌లను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.

## పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్ ప్రమోటీస్‌కు న్యాయం చేయాలి

**సైఫాబాద్, జూలై 29 ప్రభాతవార్త:** త్వరలో జరిగే ఉపాధ్యాయుల పదోన్నతుల్లో 2002 స్కూల్ అసిస్టెంట్ ప్రమోటీస్‌కు న్యాయం చేయాలని 2002 స్కూల్ అసిస్టెంట్ ప్రమోటీస్ ఫోరం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 2002 డిఎస్సీ ఉద్యోగుల కంటే 2002 స్కూల్ అసిస్టెంట్ ప్రమోటీస్‌ను పదోన్నతి కౌన్సెలింగ్ లిస్టులో ముందుంచాలని ఫోరం కోరింది. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం కన్వీనర్ బి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.రాములు మాట్లాడుతూ 2002, అక్టోబరులో 7 వేల మందికి స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ నాటి ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. ఈ క్రమంలో డిఎస్సీ 2002 ఉద్యోగుల నియామక ప్రక్రియ ప్రారంభమైందని, వీరికి అక్టోబరు మొదటివారంలో కౌన్సెలింగ్ నిర్వహించారని, అక్టోబరు 20 నుంచి 24 మధ్య తమ పదోన్నతుల కౌన్సెలింగ్‌కు సంబంధించిన ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. అక్టోబరు 31 నుంచి నవంబరు 1 వరకు పాఠశాలలో చేరాలని ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని, దీంతో ఉమ్మడి ఎపిలోని 17 వేల మంది, తెలంగాణలోని 6వేల మంది స్కూల్ అసిస్టెంట్లులుగా పదోన్నతులు పొందిన తాము నవంబరు 1న విధుల్లో చేరడం జరిగిందన్నారు. కాగా 2002 డిఎస్సీ ఉద్యోగులను తమ కంటే 15 రోజుల ముందు గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల లిస్ట్‌లో ఉంచారని, దీంతో తమకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం జరగనున్న టీచర్ల పదోన్నతుల కౌన్సెలింగ్ లిస్ట్‌లో డిఎస్సీ 2002 వారికంటే తమకు నోషనల్ సీనియారిటి కల్పిస్తూ ముందుంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐకి సన్మానం


సీఐ సతీష్ కుమార్‌ని సన్మానిస్తున్న రమా

**నిజాంపేట్, జూలై 29, ప్రభాతవార్త**

బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సతీష్ కుమార్ ని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా కలిశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ ని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందిస్తూ ధ్యాన జ్ఞాన గురువులైన సదానంద యోగి జీవిత చరిత్ర బుక్ ని అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్


నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

**కొంపల్లి, జూలై 29, ప్రభాతవార్త**

నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆకాంక్షించారు. మంగళవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ నాగ దేవత ఆలయంలో నిర్వహించిన నాగదేవత కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మీయ కుటుంబసభ్యులైన నాగుల పంచమి పర్వదినాన నిర్వహిస్తున్న ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు శంకరయ్య, భాదర్, ఓంకార్ రెడ్డి, జల్లా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, బంటి (సాయి కిరణ్), రమ్మీ, అల్లాఉద్దీన్, మహిళా అధ్యక్షురాలు తారక రాణి, భారతి, ఈశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు అమరేందర్ రెడ్డి, ఉదయ్ గంజి, సురేష్, ఎ, వరలక్ష్మి, శ్రీకాంత్, వినోద్, జయంత్, శ్రీకాంత్, కె, నాగరాజు, బస్తీ వాసులు కొండ శ్రీకాంత్, యశ్వంత్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు శిక్షణ తరగతులు ప్రారంభం


తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ (ఐఏఎస్) సురేందర్ మోహన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైర్మన్ ఆనందబాబు గౌడ్

**కంటోన్మెంట్, జూలై 29 ప్రభాతవార్త**

బోయిన్‌పల్లిలోని అంబేద్కర్ వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ (ఐఏఎస్) సురేందర్ మోహన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు సంస్థను లాభాలు బాటలు నడిపించేందుకు క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలని సురేంద్రమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఆర్ ఆనందబాబు గౌడ్, వైస్ చైర్మన్ డిబి దేవేందర్, కార్యదర్శి వెంకన్నలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయి పాల్గొన్నారు.

## ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు


కార్యక్రమంలో పాల్గొన్న టీఎన్ శ్రీనివాస్

**కంటోన్మెంట్, జూలై 29 ప్రభాతవార్త**

ఈస్ట్ మారేడ్పల్లిలోని లోహియా నగర్‌లో టిడిపి నేత కె ప్రతాప్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన పలహారపు బండి ఊరేగింపులో బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేత దేవులపల్లి శ్రీను, టిడిపి నేత డిఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏంఎల్ఆర్ ఐటీఎం కళాశాలకు నాక్ అక్రిడిటేషన్


కళాశాల ప్రాంగణంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**దుండిగల్, జూలై 29, ప్రభాతవార్త**

మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలకు ఎన్బీఏ టైర్ వన్ అక్రిడియేషన్ మెకానికల్ సివిల్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లకు అక్రిడియేషన్ రావడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం ఘనంగా కేక్ కట్ చేసి వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి. శ్రీధర్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అను శ్రేయ రెడ్డిలు పాల్గొన్నారు. వీరితో పాటుగా విద్యార్థులు అధ్యాపకులు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి శ్రీధర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ అనేది ఒక ప్రోగ్రామ్ లేదా సంస్థ స్థాపించబడిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందని, నిర్దిష్ట అనుగుణ్యత అంచనా పనులను నిర్వహించడానికి సమర్థంగా ఉందని నిర్ధారించే అధికారిక, స్వతంత్ర ధృవీకరణ అని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో విజయాలను అందుకుంటూ కళాశాల యొక్క అభివృద్ధిని మెరుగుపరుచుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ విజయానికి సహకరించినటువంటి అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు సహకరించినటువంటి కళాశాల యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నిధులు కేటాయించినా పనుల్లో ఎందుకు అలసత్వం : మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్బి కాలనీ, జూలై 29, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిధులు కేటాయించినా పనుల్లో ఎందుకు అలసత్వం జరుగుతోందని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ధ్వజమెత్తారు. మంగళవారం మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి మెట్రో పార్క్ వద్ద గల క్యాంప్ కార్యాలయంలో ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, ఎస్ఎన్‌డిపి, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ అధికారులతో నియోజకవర్గంలోని సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గంలోని నాళాలు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కొరకై గతంలోని 103 కోట్లు నిధులు కేటాయించామని కానీ పనుల్లో ఎందుకు అలసత్వం చూపుతున్నారని అధికారులపై అసహన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రామారావు నగర్ నాల అభివృద్ధి విషయంలో అలాగే భరత్ నగర్ వద్ద నాల నిర్మాణంలో మైసమ్మ చెరువు నుంచి పనులు చేపట్టకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. ఫతేనగర్‌లోని దీన్‌దయాల్ నగర్, జింకలవాడ నాలా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కేపిహెచ్‌పి డివిజన్ కల్వరి టెంపుల్ వద్ద పైప్‌లైన్ నిర్మాణం డ్రైనేజ్ అభివృద్ధి కొరకు కూడా నిధులు కేటాయించినా పనుల్లో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. కేపిహెచ్బి డివిజన్‌లో పెరుగుతున్న హాస్టల్స్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుందని కెపిహెచ్బి కాలనీలో ముఖ్యంగా హాస్టల్స్ వల్ల సమస్య తలెత్తుతుందనీ అన్నారు. దాదాపు 1800 హాస్టల్స్ ఉన్నాయనీ ఎలాంటి పర్మిషన్ లేవని టౌన్ ప్లానింగ్ వాళ్ళు విచ్చల విడిగా పర్మిషన్లు ఇస్తున్నారని అన్నారు. కాంట్రాక్టర్‌లు జాప్యం వహిస్తున్నా వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారనీ బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి అన్నారు. అధికారులు ఏదైనా వర్క్ స్టార్ట్ అయ్యే ముందు సమాచారం ఉండదనీ కార్పొరేటర్లకు గౌరవం లేదనీ కూకట్‌పల్లికి ఫండ్ విషయంలో అన్యాయం జరింగింది అన్నారు. పక్క నియోజకవర్గంలో మంచి రోడ్లు తవ్వి రోడ్లు వేస్తున్నారని ఆరోపించారు. బాలనగర్ డివిజన్ ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్‌లో


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఎక్కడికక్కడ వీధి దీపాలు పునరుద్ధరించాలని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 80 పూర్తి చేసుకున్నామని, అలాగే వాటర్ వర్క్స్ పనులు 90 పూర్తి చేసుకున్నామని అన్నారు. ఆనాడు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోబట్టే ఈరోజు నాడు నియోజకవర్గంలో కొంత మేర అయిన ఊపిరి పీల్చుకోగలుగుతున్నామని అన్నారు. ఎక్కడైనా నిధులు ఇబ్బంది ఉంటే తమకు తెలియజేయాలని నిధులు విడుదలైనా కూడా పనులు చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్, నాలాల విషయంలో అలసత్వం వహించవద్దని అలాగే నూతనంగా మంజూరు అయిన పనులకు త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని పనులు త్వరగా పూర్తిచేసి తదుపరి సమావేశానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, సభిహ గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ, ఎస్ ఎన్‌డిపి, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

## భక్తుల కోసం మహాలయ పక్ష ప్రత్యేక సప్తమోక్ష క్షేత్ర రైలు యాత్ర

**సైఫాబాద్, జులై 29 ప్రభాతవార్త:** పవిత్ర పుణ్య క్షేత్రాల దర్శనాలే లక్ష్యంగా ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టామని ఇండియన్ రైల్వేస్ సౌత్ స్టార్ రైల్ అండ్ టూర్ టైమ్స్ డైరెక్టర్ విఘ్నేష్ తెలిపారు. మహాలయ పక్ష ప్రత్యేక సప్తమోక్ష క్షేత్ర యాత్ర సెప్టెంబరు 9వ తేదీన ప్రారంభమవుతుందని, ఈ యాత్రలో గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, మిర్యాలగూడ, నల్లగొండ, కాజీపేట, హైదరాబాద్ స్టేషన్‌లలో యాత్రికులు రైలు ఎక్కవచ్చునని, యాత్ర 15 రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ యాత్ర ఇండియన్ రైల్వేస్, భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు, సౌత్ స్టార్ రైలు ఆపరేటర్ 'టూర్ టైమ్స్' యాత్రకు నడుం బిగించిందన్నారు. ఈ యాత్రలో ఉజ్జయిని, ఓంకారేశ్వర్, ద్వారకా, సిద్ధపూర్, మధుర, అయోధ్య, ప్రయోగ్‌రాజ్, గయ వంటి పవిత్ర పుణ్య క్షేత్రాలను చూపించనున్నామన్నారు. గతంలో ఇండియన్ రైల్వేస్ టూర్ టైమ్స్ ప్యాకేజీకు విశేష స్పందన లభించిందని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి 650 మంది యాత్రికులతో విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. టూర్ టైమ్స్ జనరల్ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ ప్రాచీన గ్రంథాలు, పురాణాల ప్రకారం ఈ యాత్రలో ఉన్న క్షేత్రాలు ఎంతో పేరుగాంచినవి, ఇవి మానవ శరీరంలోని వివిధ శక్తి కేంద్రాలను సూచిస్తాయని చెప్పారు. ఈ యాత్రలో పాల్గొనేవారికి ఇండియన్ రైల్వే 33 శాతం సబ్సీడీ ఇస్తుందని, టిక్కెట్ల కోసం 9355021516కు కాల్ చేసి బుక్ చేసుకోవచ్చునని తెలిపారు.


వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విఘ్నేష్

## కూల్చిన ఆలయాన్ని పున:నిర్మించడమే లక్ష్యం...



**కెపిహెచ్బి కాలనీ, జూలై 29, ప్రభాతవార్త**

బంజార హిల్స్ రోడ్ నెంబర్12 ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ ఆలయాన్ని ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే. వరుసగా ఈ ఆలయానికి గడిచిన మూడు రోజుల నుంచి వివిధ హిందూ సంఘాలు హాజరై ఆలయ నిర్మాణానికి కదలి రావాలని పిలుపునిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కావ్య, హైదరాబాద్ నగర అధ్యక్షులు రాజలింగం, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ సాగర్, జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్‌లతో కలిసి సోమవారం కూల్చివేసిన ఆలయాన్ని సందర్శించి, అనంతరం మీడియాతో మాట్లాడారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అంటూ ప్రతి ఒక్కరూ మాట్లాడుకుంటారని అన్నారు. కానీ 3040 సంవత్సరాల పైచిలుకు పూజలు అందుకుంటున్న ఓ ఆలయాన్ని పూర్తిగా కూల్చివేయడంతోపాటు విగ్రహాన్ని మాయం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలపై కట్టుబడి నాయకుని ఆదేశాల మేరకు శాంతియుతంగా ఆలయాన్ని సందర్శించి వెళ్లడానికి తాము వచ్చామని తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని అన్నారు. న్యాయపరమైన పోరాటంలో తాము ముందుకు సాగుతామని ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఉంటుందని త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలవనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, వేముల మహేష్, ఎన్. నాగేంద్ర, గడ్డం వీర, పులగం సుబ్బు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్లీబన్ పార్క్‌లో నాగదేవతకు పూజలు


భక్తులకు అన్నదానం చేస్తున్న ప్రతినిధులు

**అఫ్జల్‌గంజ్, జూలై 29ప్రభాతవార్త:** నాగుల చవితి పండుగను పురస్కరించుకుని మంగళవారం శివాజీ సమీపంలోని ఇమ్లీబన్ పార్క్‌లో ఉన్న చారిత్రాత్మకమైన నాగ దేవత, రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆలయ నిర్వాహకులు సల్ల అశోక్ యాదవ్, ఉష్కేల కిషన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు వి.పాండుయాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఎం.అరవింద్‌కుమార్‌యాదవ్, ప్రజాఏక్తా పార్టీ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త, శైలేందర్‌యాదవ్‌లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన చేశారు. ఈ కార్యక్రమంలో శివకాంత్‌యాదవ్, అందెలశ్వేత, సల్లశాలిని, బి.శివకన్య, బి.అశ్విన్‌యాదవ్, కరాటే అంజనేయులు తదితరులు పాల్గొన్నారు. మహిళ భక్తులు తరలి వచ్చి నాగదేవతకు పాలు, గుడ్లు సమర్పించారు.

## మహ్మద్ రిజ్వాన్‌కు గోల్డ్ మెడల్

### -టిస్కాన్ యూత్ ఓపెన్ రెగెట్టా పోటీలు


విజేత మహ్మద్ రిజ్వాన్

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:**

సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్ ఆధ్వర్యంలో హుస్సేన్ సాగర్ వేదికగా జరుగుతున్న ఐదో టిస్కాన్ యూత్ ఓపెన్ రెగెట్టా పోటీలు చివరి దశకు చేరుకున్నాయి. మూడో రోజు పోటీల్లో యువ సెయిలర్ మహ్మద్ రిజ్వాన్ సత్తా చాటాడు. ఆప్టిమిస్ట్ మెయిన్ ఫ్లీట్ బాలుర విభాగంలో రిజ్వాన్ గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. పోటీల తొలిరోజు నుంచే అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న రిజ్వాన్ ఈ కేటగిరీలో మరో రేస్ మిగిలుండగానే అగ్రస్థానం సాధించాడు. రెండో స్థానంలో కోసం బొంగూర్ బన్నీ, ఆకాశ్ కుమార్ మధ్య గట్టిపోటీ నెలకొంది. ఇదే కేటగిరీ బాలికల విభాగంలో తెలంగాణ సెయిలింగ్ అకాడమీకి చెందిన షేక్ రమీజ్ భాను, సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్ కు చెందిన శ్రింగేరి రాయ్ పై ఒక్క పాయింట్ ఆధిక్యంలో నిలిచి ఫైనల్ పోరుకు సిద్ధమైంది. ఐఎల్ సిఏ 4 కేటగిరీ బాలుర విభాగంలో నేవీ యాచ్ సెయిలింగ్ క్లబ్ కు చెందిన రమాకాంత్ ఆరు పాయింట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్నాడు. ఇదే కేటగిరీలో బాలికల విభాగంలో పాండే అగ్రస్థానంలో నిలిచింది. 420 మిక్సిడ్ కేటగిరీలో తెలంగాణ సెయిలింగ్ అకాడమీకి చెందిన తనూజా కామేశ్వర్, శ్రవణ్ కత్రావత్ 10 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. 29ఈఆర్ బాలుర విభాగంలో అజయ్, సత్యం ఝూ మధ్య హోరాహోరీ పోరు నడుస్తోంది. ఆప్టిమిస్ట్ గ్రీన్ ఫ్లీట్ బాలుర విభాగంలో తెలంగాణ సెయిలింగ్ క్లబ్ ఆర్దిన్ ఆంటోనీ టాప్ లో ఉండగా.. బాలికల విభాగంలో శ్రిష్టి బరార్, శిరీష సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు.

## నిజాం కళాశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణి


విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేస్తున్న వెంకటేష్‌చౌహాన్

**సైఫాబాద్, జులై 29 ప్రభాతవార్త:** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని సింగరేణి సిఎండి, ఛైర్మన్ బలరాం నాయక్ పూర్తి సహకారంతో గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు డా.వెంకటేష్ చౌహన్ మంగళవారం నిజాం కళాశాలలో, వివిధ గర్ల్స్ హాస్టల్స్ లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణి జరిగింది. ఈ సందర్బగా చౌహన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ సేవల స్ఫూర్తితో ఎంతో కష్టపడి తండా నుంచి సింగరేణి సిఎండి స్థాయికి ఎదిగిన బలరాం నాయక్ పేద విద్యార్థులను అదుకోవాలనే దృక్పదంతో ఈ పుస్తకాల పంపిణి కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని బలరాం నాయక్ చెప్పారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఒబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐతరాజు అంబేద్కర్, కొండ్రపల్లి రమేష్, శ్రీమాన్‌నాయక్, శంభునాయక్, రాజశేఖర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా ప్రత్యేక 'మాన్సూన్ డ్రైవ్ '

**-10రోజులపాటు 150 వార్డుల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు**
**-జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్**

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:**

గ్రేటర్ హైదరాబాద్ ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రత్యేక మాన్సూన్ డ్రైవ్ కు శ్రీకారం చుట్టామని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. ఈమేరకు మగళవారం శానిటేషన్ డ్రైవ్‌ను కమీషనర్ చార్మినార్, ఎల్ బి నగర్ జోన్ లోని పలు ప్రాంతాల్లో క్షేత్ర పరిశీలించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా రోడ్లు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. మురుగు కాల్వలను శుభ్రం చేసి, నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నారు. దోమల బెడదను నివారించడానికి ఎంటమాలాజీ అధికారులు ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్లను ముమ్మరం కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ....పారిశుద్ధ్యానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా, చెత్త బుట్టల్లోనే వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంటికి వచ్చిన స్వచ్ఛ ఆటోల కే చెత్త అందివ్వాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని స్పష్టం చేశారు. ఈడ్రైవ్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు కూడా పాల్గొని తమ వంతు సహాయాన్ని అందించి కాలనీ పరిశుభ్రతకు దోహద పడాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ఈ శానిటేషన్ డ్రైవ్‌కు మరింత మెరుగ్గా చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ డ్రైవ్‌ను నగరంలోని అన్ని వార్డుల లో చేపట్ట నున్నట్లు కమిషనర్ తెలిపారు. ఆయా వార్డులో నిర్వహించే సందర్భంలో ఉదయం 5.30 గంటల నుండి 1.30 గంటల వరకు పాల్గొని యధావిధిగా తమ విధులను నిర్వహించాలని శానిటేషన్ కార్మికులు ఆదేశించారు. సేకరించిన చెత్తను వెనువెంటనే తొలిగించేందుకు అవసరమైన వాహనాలను సిద్ధంగా పెట్టుకోవాలనిభవన నిర్మాణ వ్యర్థాలను కూడా తొందరంగా తరలించేందుకు వీలుగా ప్లాంట్ ఏజెన్సీ ద్వారా సరిపోను వాహనాల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని, వాహనాలను సిద్ధం చేయనివారి పై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని శానిటేషన్ అడిషనల్ కమీషనర్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో కమిషనర్‌తో పాటు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.


చార్మినార్ ప్రాంతంలో పర్యటిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, స్థానిక ప్రజాప్రతినిధులు

**చార్మినార్ జోన్ లో కమిషనర్ పర్యటన..**

చారిత్రక ప్రాముఖ్యత కలిగిన చార్మినార్ సమీపంలోని సర్దార్ మహల్, పాత బస్టాండ్ ప్రాంతాలను మంగళవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫికార్ అలీ, ఎంఎల్‌సి రహమత్ బైగ్, శాలిబండ కార్పొరేటర్ మహమ్మద్ ముస్తఫా అలీ, పాతేర్‌ఘాట్ కార్పొరేటర్ సయ్యద్ సోహైల్ ఖాద్రి, చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నతో కలిసి సందర్శించారు. మౌళిక సదుపాయాలు, ప్రత్యేక మాన్సూన్ డ్రైవ్ క్షేత్ర పురోగతి, వారసత్వ నిర్మాణాల అభివృద్ధిని ప్రజా ప్రతినిధులు ,అధికారులను అడిగి తెలుసుకున్నారు. చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును కాపాడుకుంటూ, అభివృద్ధి పనులు త్వరి తగతిన పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

### పాతబస్తీ దూద్‌బౌలి డివిజన్‌లో దోమలు బెడద

**చార్మినార్, జూలై 29 ప్రభాతవార్త :** పాతబస్తీ దూద్‌బౌలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో దోమలు బెడద ఎక్కువగా ఉన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు. రోజు, రోజుకు దోమలు విజృంభిస్తుండటంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. దూద్‌బౌలి డివిజన్ పరిధిలోని మహారాజ్ గంజ్, ఉందాబజార్‌తో పాటు పలు బస్తీలలోని ప్రజలు రాత్రి వేళల్లో దోమలు వల్ల తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. దోమలు నివారణ కోసం బస్తీలలో ఎంటమాలజీ సిబ్బంది మందును చల్లటం లేదని స్థానిక ప్రజలు తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. దోమలు కరుస్తుండటంతో మహారాజ్‌గంజ్ ప్రజలు తరచుగా రోగాలు బారిన పడుతున్నారని సంఘ సేవకులు రవీందర్ గౌడ్ తెలిపారు. దోమలు ఎక్కువగా ఉన్నందున అధికారులు దోమలు నివారణ కోసం బస్తీలలో వారానికి కనీసం రెండు సార్లు దోమల మందును చల్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సమాజానికి అత్యంత కీలక సేవలందిస్తుంది డాక్టర్లే

**: రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ ఛైర్మన్ జరిపేటి జైపాల్**


డాక్టర్లను బిసి ఫెడరేషన్ అవార్డులతో సత్కరిస్తున్న జైపాల్, సాయికుమార్, శ్రీకాంత్‌గౌడ్, రియాజ్, శ్రీధర్, ఐలమ్మ తదితర అతిథులు

**నాంపల్లి, జూలై 29 ప్రభాతవార్త :**

సమాజానికి అత్యుత్తమ, అత్యంత కీలకమైన సేవలందిస్తున్న వారిలో వైద్యులు ప్రథమస్థానంలో నిలుస్తారని, వారిని కృతజ్ఞతా చిహ్నంగా తగురీతిన సన్మానించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఎంబిసి కార్పొరేషన్ ఛైర్మన్ జె.జైపాల్, ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ డా. రియాజ్, రజక సంఘం నాయకురాలు చిట్యాల శ్వేతఐలమ్మలు అన్నారు. తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన బిసి ఫెడరేషన్ డాక్టర్ అవార్డ్స్-2025 కార్యక్రమంలో వీరు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఫెడరేషన్ రాష్ట్రాధ్యక్షుడు బెల్లపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్, కోశాధికారి పసుపులేటి కరుణాకర్, అవార్డ్స్ కమిటీ కన్వీనర్ శ్రీధర్ తదితరులతో కలిసి పలువురు ప్రముఖ డాక్టర్లను ఘనంగా సత్కరించి బిసి ఫెడరేషన్ డాక్టర్ అవార్డులను ప్రదానంచేసి ఎంతగానో అభినందించి వారి సేవలను ప్రశంసించి ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్లను గుర్తించి అవార్డులతో సత్కరించడం ఫెడరేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. వారి వైద్యసేవలు సమాజానికి ఆత్మవిశ్వాసాన్ని, ఆరోగ్యభద్రతను అందిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే బిసి వర్గాల ప్రగతికి జరుగుతున్న కృషిని స్వాగతిస్తూ రానున్న రోజుల్లో బిసిలు అన్నిరంగాల్లో ఎదిగి అత్యున్నతస్థాయిలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాకేష్, వీరభోగ వసంతరా యలు, షేక్ సయ్యద్‌భాషా, వీరప్ప, పెద్దయెత్తున బిసి నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.


**వార్త CLASSIFIEDS**

**BUSINESS**

★ SR. SOLUTIONS మా వద్ద ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీస్‌కీ, గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కీ, ప్రైవేట్ ఎంప్లాయిస్‌కీ, 1 లక్ష నుండి 10 కోట్ల వరకు ప్రొప్రైటర్‌షిప్ కలిగిన బిజినెస్ ITR కల్గిన గ్యారెంటర్స్‌ను ఖచ్చితంగా చూడబడును. దయచేసి సంప్రదించడి: 8125445788.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


**DEBTS RECOVERY TRIBUNAL-II :: HYDERABAD (DRT-2)**
**1st floor, Triveni Complex, Abids, HYDERABAD-500001 (T.S.)**

**O.A.No. 346 of 2025**

Summons under sub-Section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debts Recovery Tribunal (Procedure)Rules, 1993.

CANARA BANK, (Manikonda Branch)
Vs.
Smt.Munakala Kumari & another

To,
**(D-1) Smt.Munakala Kumari**
w/o Sri Balla Veera Naga Lingeswara Rao, Female, aged about 58 years, Occ:Head Nurse, GGH, Kakinada, A.P., R/o H.No.3-17-49/5, Flat No. 102, JK Towers, Military Road, Godarigunta, Kakinada-533 001, A.P.
**And also at:**
Flat No.302, Sri constructions, Anjali Gardens, Puppalaguda, Manikonda-500 089, T.S.
**(D-2) Sri Balla Siva Kumar**
s/o Sri Balla Veera Naga Lingeswara Rao, Male, aged about 34 years, Occ: Service, R/o H.No.3-17-49/5, Flat No. 102, J K Towers, Military Road, Godarigunta, Kakinada-533001, A.P.
**And also at:**
Flat No.103, Sri Harsha Pride, Patrika Nagar, Road No.3, Madhapur, Hyderabad-500084, T.S.
**And also at:**
494/2, RamalayamVeedhi, Ramanayyapeta, Kakinada Rural, East Godavari Dist., 5330 001, A.P. ...DEFENDANTS

**SUBSTITUTE SERVICE OF SUMMONS**

WHEREAS OA/346/2025 was listed before Hon'ble Presiding Officer/Registrar on **23rd July, 2025,**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notices on the said Application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debt of **Rs.68,17,595.97 ps. (Rupees sixty eight lakhs seventeen thousand five hundred ninety five and paise ninety seven).**
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank of financial institutions holdings security inters over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar on **29th day of August, 2025 at 10.30 A.M.** failing which the application shall be heard and decided in your absence.

// By Order//
Registrar
Debt Recovery Tribunal - II, Hyderabad.
Hyderabad, Date: 25-7-2025

**PUBLIC NOTICE**

The Public in General are hereby informed that, our client entered into an Agreement of Sale with N. Narsingh Rao S/o Late Nimmagadda Babaiah, for purchase of his property bearing Plot No. 748 and 749, in Survey No. 520,521 and 522 admeasuring 466.66 Sq. Yards situated at Neha Enclave, Phase II, Of Nadergul Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, Champapet SRO. Our said client has also paid substantial amount to him towards part sale consideration in respect of said property.
If any person/s having any objection, interest claims, title etc., with above said properties and transactions, then shall contact the undersigned within 7 days from the date of publication of this notice, with all authenticable documents pertaining to their claims, etc. After expiry of above said period, our client shall proceed for the registration of sale deed/s and any claim/s received thereafter will deem to have been waived and shall not be binding upon my client.

M.K.Sharma
Shruti Vora
Harsh Raj Purohit
Advocates
4-4-834, K.S.Lane, Sultan Bazar, Hyderabad -500 001
Ph.9490935534

**IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE CUM IV JUDICIAL MAGISTATRE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT: AT L.B.NAGAR**
**O.S.NO. 732 OF 2025**

**BETWEEN:**
1. Shamshabad Umarani D/o Late Mirapakayala Krishna Reddy, W/o S.Krishna Reddy R/o. H.No.4-83/4/1, Road No.4, Budha Nagar, Medipally Mandal, Medchal Malkajgiri District.
2. Mirapakayala Santhosh Reddy S/o Mirapakayala Krishna Reddy, R/o H.No. 4-29, Road No.8, Budhanagar, Near Sai Baba Temple, Medipally Mandal, Medchal Malkajgiri District.
3. Boppidi Sandhyarani, D/o Mirapakayala Krishna Reddy, W/o B.Sridhar Reddy, R/o Plot No.26, Aditya Nagar Colony, Medipally Mandal, Medchal Malkajgiri District.
... Plaintiffs

And
1. B.Kishan Lal S/o Bansi Lal, H.No. 2-3-160, Shanthi Nagar, Uppal, Medchal Malkajgiri District
2. Tahsildar, Medipally Mandal
3. All concerned
...Respondents/Defendants

**PUBLIC NOTICE**

To
All concerned
Take notice that the plaintiffs filed above case for declaration, to declare them as legal heirs of Late.Mirapakayala Krishna Reddy. The said matter has been posted to 11-08-2025, for objection if any from third party, if anybody has got any objection appear before the above Hoble court on 11-08-2025 at about 10.30 am if not received any objection the matter will be determined by the Honble court.

N.KRUPANANDAN REDDY
Advocate
Off: 208,Lorven complex, Chaitanyapuri, Hyderabad-
Cell: 9246363491

**IN THE COURT OF THE III ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**
**A.O.P NO 99 OF 2024**

**BETWEEN:**
M/s.Shri Shakti Alternative Energy Limited (SSAEL), Having its Regd. Office at:Plot No. 113, Road No. 72, Jubilee Hills, Hyderabad-500033 Rep. by its Director, Mr.D.V.Satya Kumar, S/o Late D. Appa Rao, Aged 62 years, Occ: Business, R/o Plot No. 113, Road No. 72, Jubilee Hills, Hyderabad - 500033. Email: dvsk@ssael.co.in
...Petitioner

AND
1. M/s. Rohini Solares Private Limited, Rep. by its Authorized Signatory, Having its Registered Office at 102, Usha Enclave, Srinagar Colony, Hyderabad 500 034, Having its corporate office at 8-2-700, Anushka Pride, II Floor, Road No. 12, Banjara Hills, Hyderabad-500034. Email: rohin-isolares@gmail.com
2. Hon'ble V.V.Raghavan, Sole Arbitrator, R/o No.302, Legends Residency, Road No.2, Shanti Nagar, Masab Tank, Hyderabad 500 028.
...Respondents

Whereas your attendance is necessary to answer to a charge ofPetition filed under Section 34(2) and 34(2)A of the Arbitration and Conciliation Act,1996 Your are hereby required to a appear in person, or by a Pleader before the III Additional Chief Judge City Civil Court At Hyderabad, on the 12thday of August, 2025 Herein fail not.
Dated, this 25thJuly, 2025

(By Order of the Court)
Anand Kumar Tiwari
Advocate,
H.No.8-2-402/A/1/2, Road No.5, Banjara Hills, Hyderabad - 500 034.(T.S)
Cell No. 9394212909

## మలక్‌పేటలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**మలక్ పేట ,జూలై 29, ప్రభాతవార్త:**
మలక్ పేట్ లో నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరిగాయి. ముసారాంబాగ్ శ్రీపురం కాలనీ నల్ల పోచమ్మ దేవాలయంలో నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సబ్బినరహరి, సబ్బి పద్మ, ఆకిత్‌రావు, సుభాష్ కుమార్ బహిరావ్, విజ్జల్ రావు తదితరులు పాల్గొన్నారు. మలక్ పేట పోచమ్మ దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా ఓల్డ్ మలక్పేట శ్రీ పోచమ్మ దేవాలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాముల పుట్టకు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు తులసి సురేష్ కుమార్, పి.టి శంకర్ ముదిరాజ్ ,కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, ఉత్సవాల కమిటీ చైర్మన్ చౌకె రవి కుమార్ పటేల్ ,పిటి నరేందర్ ముదిరాజ్, టిన్సు సింగ్ మదన్‌మోహన్ రెడ్డి, రాజేష్ చారి,ఆలయ పూజారి శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



**మల్కాజిగిరి జూలై29,ప్రభాతవార్త :**
ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం న్యూ మిర్జాల్ గూడ లోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీ కట్ట మైసమ్మ ఆలయ దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షురాలు భాగ్యవతి ప్రధాన కార్యదర్శి విజయ్ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

**హయత్ నగర్, జూలై 29 ప్రభాతవార్త:** ఆగస్టు నెల 2న మొయినాబాద్ లో నిర్వహించనున్న సీపీఐ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభను జయప్రదం చేయాలని మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రునాయక్ పిలుపు నిచ్చారు. మంగళవారం హయత్ నగర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... 1925లో ఉత్తరప్రదేశ్ లో స్థాపించబడిన పార్టీ శత వసంతాలు పూర్తి చేసుకుంటున్నదన్నారు. మహిళలకు సామాజిక సమానత్వం, 18 ఏళ్ళు నిండిన యువతి యువకులకు ఓటు హక్కు, ప్రైవేటు యాజమాన్యంలోని సంస్థల జాతీయం, భూసంస్కరణలు, అట్టడుగు కులాలకు సామాజిక న్యాయం, సమ్మెల ద్వారా నిరసన తెలుపడం వంటి కార్యక్రమాలతో పార్టీ ప్రజాదరణ పొందిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ క్రమంలో నిర్వహించనున్న మహాసభలో భవిష్య కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలిపారు. మహాసభలకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎంటమాలజీ సిబ్బందికి పిపిఈ కిట్ల పంపిణీ



ఎంటమాలజీ సిబ్బందికి పీ.పీ.ఈ.కిట్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం జూలై29, ప్రభాతవార్త :**
కాలనీలలో నీరు నిల్వఉన్న ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా దోమల నివారణ మందును పిచ్చికారి చేయాలని బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఎంటమాలజీ సిబ్బందికి సూచించారు. బి.యన్.రెడ్డి. నగర్ డివిజన్‌లో పనిచేస్తున్న జి.ఎచ్. ఎం. సి. ఎంటమాలజీ సిబ్బందికి ప్రభుత్వం అందిస్తున్న పీ.పీ.ఈ.కిట్లను మంగళవారం తన నివాసంలో లచ్చిరెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంటమాలజీ సిబ్బంది నిరంతరం ప్రజల ఆరోగ్యం, రక్షణ కోసం పనిచేస్తున్నారని,వారి ఆరోగ్యం కూడా కాపాడుకునేందుకు ఈ పీ.పీ.ఈ.కిట్లు అందిచడం జరిగిందన్నారు. ఇళ్లలోని నీటి ట్యాంకు లలో, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు దోమలు వ్యాప్తి చెందకుండా దోమల నివారణ మందును పిచికారీ చెయ్యాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏ.ఈ. రవీందర్,సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారానికి కృషి

: కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి



బోర్‌వెల్ తవ్వకం పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 29 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని న్యూ సుబ్రమణ్యంనగర్ కాలనీలో బోర్‌వెల్ తవ్వకం పనులను, రాజరాజేశ్వరి నగర్‌లో నల్ల పోచమ్మ దేవాలయం కాంపౌండ్ వాల్‌కు గ్రిల్స్ ఏర్పాటు పనులను ప్రారంభించిన అనంతరం కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ డివిజన్‌లో కనీస సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి, కాలనీవాసులు యాదయ్యగౌడ్, గోపాల్, సంగారెడ్డి, శివరాజ్, పెంటయ్య, విఠల్ సాగర్, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతికి ప్రతీక బోనాల ఉత్సవాలు : మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రముఖ సినీ నటి జయప్రద, నిర్వాహకులు చెకోలేకర్ శ్రీనివాస్, చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ డైరెక్టర్ ప్రత్యూష తదితరులు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి చిత్రంలో నిర్వాహకులు చెకలేకర్ శ్రీనివాస్, మహేష్ కుమార్ తదితరులు

**మలక్ పేట ,జూలై 29, ప్రభాతవార్త:** తెలంగాణ సంతతి సంప్రదాయాలకు ప్రత్యేకగా బోనాల ఉత్సవాలు నిలుస్తాయని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రముఖ సినీ నటి జయప్రదలు పేర్కొన్నారు. టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సలీంనగర్ లో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేకోలేకర్ శ్రీనివాస్ వారికి స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. బోనాల ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉందని, తెలంగాణ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. నిర్వాహకులు చెకొలేకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారి బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. సోమవారం రాత్రి చేకొలేకర్ శ్రీనివాస్ నివాసం నుండి అమ్మవారి ఫలహారం బండి అంగరంగ వైభవంగా, పోతురాజుల విన్యాసాలు, డప్పు, వాయిద్యాలు, వివిధ కళాకారుల నృత్య ప్రదర్శనలతో కన్నుల పండువగా ఊరేగింపు కొనసాగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకోలేకర్ లక్ష్మి,డైరెక్టర్లు ప్రత్యూష, కిషన్ సింగ్, మహమ్మద్ షకీల్ ,సాయి, నాయకులు చక్రపాణి, షాహిద్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహాపూర్ణాహుతి

**-భక్తిశ్రద్ధలతో పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలు**



బ్రహ్మశ్రీ పాలెం మనోహర్‌శర్మ నేతృత్వంలో మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, జులై 29 ప్రభాతవార్త:**
అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ పాలెం మనోహర్‌శర్మ పేర్కొన్నారు. కొత్తపేట గ్రామంలోని శ్రీప్రసన్నమహాకాళి అమ్మవారి పుష్కర వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పూర్ణాహుతి కార్యక్రమం పాలెం మనోహరశర్మ పౌరోహిత్యంలో వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీప్రసన్నమహాకాళి అమ్మవారికి మహాశక్తిన్యాస పారాయణ పూర్వక శతౌషధీ యుక్త మహాబలాభిషేకము, స్థాపిత దేవతార్చన, శ్రీచండీ సప్తశతి పారాయణ పూర్వక నవ చండీయాగము, ప్రాకారబలి, అమ్మవారి విశ్వరూప సందర్శనము, మహాపూర్ణాహుతి భక్తులకు ఆశీర్వచనము తదితర కార్యక్రమాలు శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. ఉత్సవాలలో పాల్గొన్న వందలాదిమంది భక్తులకు ఈ సందర్భంగా అన్న ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్‌గుప్తా, కార్పొరేటర్ పవన్‌కుమార్‌లను ఆలయ ట్రస్ట్ చైర్మన్ వజీర్ ప్రకాష్‌గౌడ్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జైహింద్ గౌడ్, ప్రధానఅర్చకుడు మనోజ్ శర్మ, విటల్‌శర్మ, వజీర్ ప్రవీణ్‌గౌడ్, లింగాల రాహుల్, డాక్టర్ బి.విజయరంగా, వజీర్ సతీష్‌గౌడ్, రాచర్ల రమేష్, ప్రసాద్, వజీర్ మధుగౌడ్, రామకృష్ణ, అశోక్‌జైన్, కృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# మూసీ నదిలో మొసలి కలకలం

-నాలుగు కుక్కలను లాకెళ్లిన వైనం
-భయాందోళనలో పరిసరవాసులు
-పట్టించుకోని అధికారులు



మొసలిని పరిశీలిస్తున్న జిన్నారం విట్టల్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జులై 29 ప్రభాతవార్త:**
మూసీనదిలో మొసలి తిరుగుతుండడంతో స్థానికంగా కలకలం రెకెత్తింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మూసీనదిలో నీరు రావడంతో ఆ ప్రాంతంలో మొసలి సంచరిస్తోంది. చైతన్యపురి డివిజన్ ఫణిగిరికాలనీ పరిధిలోని మూసీనదిలో గత మూడునాలుగు రోజులుగా మొసలి సంచరిస్తుందని స్థానికులు తెలిపారు. ఫణిగిరికాలనీకి ఆనుకొని ఉన్న మూసినది ఒడ్డున ఉన్న శివాలయం వద్ద మొసలి సంచరిస్తున్నట్లు స్థానికులు గుర్తించారు. కాగా మూసి నది ఒడ్డున సంచరించే నాలుగు కుక్కల్ని నీళ్లలోకి మొసలి ఎడ్చికెల్లిందని, భయాందొళనకుగురైన స్థానికులు చైతన్యపురి పోలీసులకు, స్థానిక మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డిలకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న విటల్‌రెడ్డి వెంటనే ఫారెస్ట్ అధికారులు శరత్, ప్రభాకర్లతో ఫోన్లో మాట్లాడి సమాచారం అందించారు.గత మూడునాలుగు రోజుల నుండి మొసలి ఇక్కడే సంచరిస్తుందని సంబంధిత అధికారులకు తెలిపిన ఎవరూ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విటల్ రెడ్డి తెలిపారు. తక్షణమే మూసి పరివాహక ప్రాంతాల్లో సంచరిస్తున్న మొసళ్లను కట్టడి చేసే విధంగా ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా కాలనీవాసులు కోరారు. పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పవణ్,, శ్రీనివాస్‌రెడ్డి, జాఫర్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

# మామిడిపల్లి ఆంజనేయ ఆలయంలో బిజెపి నేత ప్రమాణం



హనుమంతునిపై ప్రమాణం చేస్తున్న మద్ది రాజశేఖర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జులై 29 ప్రభాతవార్త:**
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లిలో భూకబ్జాలపై ఫిర్యాదులు చేసిన తాను ఎవరినీ బ్లాక్ మెయిల్ చేయలేదని గ్రామానికి చెందిన రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక మామిడిపల్లి బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు తనపై రాజకీయ కక్షతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. మంగళవారం ఆలయ గ్రామంలోని శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయానికి వచ్చి తాను ఏ ఎవరినీ బ్లాక్ చేయలేదనీ, తాను ఫిర్యాదు చేసిన వ్యక్తుల నుండి గానీ సంస్థల నుండి గానీ డబ్బులు డిమాండ్ చేయలేదని స్వామి వారి మీద ప్రమాణం చేశారు. అనంతరం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మామిడిపల్లి గ్రామంలో ప్రైవేటు కంపెనీలకు చెందిన వారు భూఆక్రమణలకు పాల్పడినట్లుగా తాను జిల్లా కలెక్టర్, ఆర్డీఓ తదితరులకు ఫిర్యాదు చేశాననీ అయితే తాను డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లుగా స్థానిక బిఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అయితే వారి ఆరోపణలు తప్పు అని స్పష్టం చేయడానికి తాను ఎవరినీ డబ్బులు డిమాండ్ చేయడం గానీ బ్లాక్ మెయిల్ చేయడం గానీ చేయలేదని నిరూపించుకోవడానికి ఆంజనేయ స్వామిపై ప్రమాణం చేశాననీ దమ్ము ధైర్యం ఉంటే మాజీ కార్పొరేటర్లు కూడా తాము సదరు కంపెనీల నుండి డబ్బులు తీసుకోలేదని ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని ఆయన సవాల్ చేశారు. బిజెపి సిద్ధాంతాలకు లోబడి పని చేస్తున్న తాను మామిడిపల్లిలో భూకబ్జాలను తగిన ఆధారాలతో నిరూపిస్తాననీ తనపై, తన సతీమణి మీర్‌పేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ మద్ది సబితపై తప్పుడు ప్రచారం చేసినందుకు పరువు నష్టం దావా వేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## జిల్లెలగూడలో రాజా బహదూర్ వెంకట్రామరెడ్డి విగ్రహం

### ఆగస్టు 22న ఆవిష్కరణకు సిద్ధం చేస్తున్న రెడ్డి సంఘం



చందన చెరువు కట్టపై ఆవిష్కరణకు సిద్ధంగా ఉంచిన విగ్రహం వద్ద పనులు జరుగుతున్న దృశ్యం

**సరూర్‌నగర్, జులై 29 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సుందరీకరణ జరిగి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తున్న జిల్లెలగూడ చందన చెరువు కట్టపై నూతనంగా ఏర్పాటు చేస్తున్న రాజా బహదూర్ వెంకట్రామరెడ్డి విగ్రహం ఆవిష్కరణకు సిద్ధమవుతోంది. 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలనలో 19వ శతాబ్దం చివరలో 20వ శతాబ్దం ప్రారంభంలో హైదరాబాద్ నగరానికి మొట్టమొదటి హిందూ కొత్వాల్ (సిటీ కమీషనర్)గా 14 సంవత్సరాల పాటు అత్యుత్తమంగా పని చేసి ఆనాటి ప్రజల ఆదరాభిమానాలను పొందడమే గాకుండా బ్రిటిష్ పాలకులచే పురస్కారాలు అందుకున్న వెంకట్రామిరెడ్డి భారీ విగ్రహాన్ని స్థానిక జిల్లెలగూడ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో స్థానిక చందన చెరువు కట్టపై ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే విగ్రహాన్ని తయారు చేయించి ఆవిష్కరణ చేయాల్సిన చెరువుకట్టపై ఏర్పాటు చేయడం జరిగింది. అయితే విగ్రహం ఏర్పాటు చేసిన స్థలంలో సుందరీకరణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఆగస్టు 22వ తేదీన వెంకట్రామరెడ్డి జయంతి కావడంతో ఆ రోజు విగ్రహాన్ని ఆవిష్కరించాలని జిల్లెలగూడ రెడ్డి సంఘం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహం వద్ద చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి సంఘం ఏర్పాట్లు చేస్తున్నది.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి



కాలనీలో పర్యటిస్తున్న పవన్‌కుమార్, అధికారులు

**ఎల్.బి.నగర్, జులై 29 ప్రభాతవార్త:**
డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. డివిజన్లోని న్యూ నాగోల్, రాఘవేంద్ర కాలనీలలో జలమండలి జనరల్ మేనేజర్ బలరాంతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. న్యూ నాగోల్ లో గత కొన్ని రోజుల నుండి డ్రైనేజ్ ఓవర్ ఫ్లో అవుతుందని, గతంలో సరైన అవుట్ లైన్ ఏర్పాటు చేయకపోవడం వల్ల తరచూ సమస్య వస్తుందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను పరిశీలించి సరైన అవుట్ లైట్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం రవీంద్ర వర్మ, మేనేజర్ రేవంత్ రెడ్డి, దయాకర్, కాలనీ కాలనీ వాసులు యాదయ్య, పిఎంఆర్.రాజు, బిజెపి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ , రాకేష్‌యాదవ్, గట్టు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 2న దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి పుణ్యక్షేత్రాలకు బస్సు సౌకర్యం: డిపో మేనేజర్ సమత

**మలక్ పేట ,జూలై 29, ప్రభాతవార్త:**
దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి ఆగష్టు 2వ తేదీన విహారయాత్ర, పుణ్యక్షేత్రాలు సందర్శన కోసం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సమత ఓ ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుణ్యక్షేత్రాలకు, విహార యాత్రలకు దిల్ షుక్ నగర్ డిపో నుండి ప్రయాణికుల కోసం ఇప్పటివరకు ఆరు విహారయాత్రలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని వివరించారు ఈ యాత్రలను విజయవంతం చేసేందుకు సహకరించి, జయప్రదం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి ఏడవ విహారయాత్ర ట్రిప్ కూడా విజయవంతం చేయుటకు అందరి సహకారం ఉండాలని పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ సిటీ డిపో నుండి ఇంకొక విహారయాత్ర ట్రిప్పు వెళ్లుటకు బస్సును ఏర్పాటు ను చేయడం జరిగిందని ,బుకింగ్ లను కూడా మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆగష్టు 2వ తేదీ శనివారం రోజున యాత్ర ను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. దిల్ షుక్ నగర్ సిటీ డిపో నుండీ ఉదయం 05:00 గంటలకు బయలుదేరి రాత్రి 08:00 గంటల వరకు ఒకే రోజులో చింతపల్లి సాయిబాబా గుడి , నాగర్జున సాగర్ డామ్ , వైజాగ్ కాలనీ, ఎత్తిపోతల ఫాల్స్ యత్రలను దర్శించుకుని రావడం కోసం బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. టికెట్ చార్జీలు చార్జీలు పెద్దలకు రూ.900/ పిల్లలకు రూ 500/ మాత్రమేనని చెప్పారు. 40 మంది కెపాసిటీ గల మెట్రో డీలక్స్ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. టికెట్లను అడ్వాన్స్ బుకింగ్ కూడా చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశమును కాలనీవాసులకు,స్కూల్ విద్యార్థులకు మరియు కాలేజీ విద్యార్థులు కూడా విహారయాత్రకు వెళ్లుటకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల వారు దిల్ షుక్ నగర్ సిటీ డిపో యొక్క ఫోన్ నెంబర్ లలో బుచ్చిరెడ్డి 7989928321, ఎం ఎస్ రెడ్డి దీది 9063102132 సంప్రదించాలని పేర్కొన్నారు. బుకింగ్ లు ప్రారంభం అయ్యాయని, కావున బుకింగ్ చేసుకోవాలని కోరారు.

## పార్కులను అభివృద్ధి చేస్తాం : కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి



సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, జూలై 29 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లోని పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. కళ్యాణ్‌నగర్‌లోని పార్కులో మొక్కలు నాటిన అనంతరం కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ యాంత్రికమయమైన నగర జీవితంలో పార్కులు మనకు అహ్లాదాన్ని కలిగిస్తాయని అన్నారు. డివిజన్‌లోని అన్ని పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గోవింద్‌రాజు, కార్యదర్శి స్వాతి, హార్టికల్చర్ మేనేజర్ కిరణ్ కుమార్, సూపర్‌వైజర్ రవి, నాయకులు ప్రదీప్ చందు పాల్గొన్నారు.

## భోజిరెడ్డి కళాశాలలో ఘనంగా ప్రారంభమైన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



ఏ.టి.ఏ.ఎల్ ఎఫ్.డి.పి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్య అతిథులు

**సైదాబాద్, జూలై 29 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ చౌరస్తా సమీపంలోని భోజిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో సోమవారం జనరేటీవ్ ఏఐ అండ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్(ఎల్ఎల్ఎం)పై ఏఐసిటిఇ ట్రెనింగ్ అండ్ లెర్నింగ్ (ఏ.టి.ఏ.ఎల్) ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎఫ్.డి.పి) ఘనంగా ప్రారంభమైంది. ఎఐసిటిఇ జాతీయ ఆవిష్కరణలో భాగంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రిన్సిపాల్ జి.శ్యామ చంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్య, పరిశ్రమలు, సమాజంపై ఏఐ ప్రభావాన్ని వివరించారు. అధ్యాపకులు ఏఐ ఆధారిత బోధన, పరిశోధన విధానాలను అనుసరించాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన సన అఫ్రీన్ మాట్లాడుతూ విద్య, పరిశోధన, ఆవిష్కరణలపై ఏఐ ప్రభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరి డాక్టర్ వి.సుధ, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సుజాత గంగాధర్, హెచ్ఆర్ అండ్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ గ్రేసి శైలశ్రీ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్యామచంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ జి.దయాకర్ రెడ్డి, హెచ్ఓడి ఎం.వినోద్, కో ఆర్డినేటర్లు పి.సుమలత, పి.దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎన్నికలు వచ్చినా బడంగ్‌పేట్‌లో బిజెపి జెండాలు రెపరెపలాడించాలి: అందెల శ్రీరాములు యాదవ్



అందెల శ్రీరాములు యాదవ్‌ను కలిసిన బడంగ్‌పేట్ సెక్టార్ 1 బిజెపి నూతన కార్యవర్గం: చిత్రంలో రాష్ట్ర పార్టీ నాయకులు శంకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జులై 29 ప్రభాతవార్త:**
ఏ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిజెపి పతాకాన్ని రెపరెపలాడించాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ కార్పొరేషన్ సెక్టార్ 1 బిజెపి నూతన కార్యవర్గానికి సూచించారు. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన కార్యవర్గం మంగళవారం నాదర్‌గుల్‌లోని పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో అందెల శ్రీరాములు యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లో బిజెపిని మరింత బలపరిచేలా కార్యక్రమాలు రూపొందించుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, కార్పొరేషన్ బిజెపి మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, నడికుడ యాదగిరిలతో పాటు పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

### బడంగ్‌పేట్-1 బిజెపి పూర్తి స్థాయి కార్యవర్గం

అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు క్యారగారి అరవింద్, గుజ్జుల పద్మారావు, అగ్రిసెట్టి సైదులు, ఎ.నర్మద, ప్రధాన కార్యదర్శులు రావుల మల్లేష్, కొంతం మురళీధర్‌రెడ్డి, కోశాధికారి అర్చన, కార్యదర్శులు ఎం.ప్రవీణ్‌గౌడ్, చైతన్య శెట్టి, ఎస్.రాంచందర్, పి.పద్మజ, కార్యవర్గ సభ్యులు మోర మహేందర్, వి.మౌనిక, సిహెచ్ స్నేహ, బి.అభిలాష్‌రెడ్డి, బిల్లీ గణేష్, కె.కుమార్, దారా సంతోష్, ఎస్.లక్ష్మణ్, గడ్డం మధు తేజలను ప్రకటించారు.



నాగుల పంచమి సందర్భంగా సైదాబాద్ డివిజన్ రెడ్డి బస్తీలోని నాగులమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న సైదాబాద్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్‌రెడ్డి